# అధ్యయనోత్సవాలు ఆరంభం

తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:



ధనుర్మాసంలో తిరుమల ఆలయంలో అధ్యయనో త్స వా లు ఆరంభమయ్యాయి. 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్య ప్రబంధ పాశురాలను జీయం గార్లు పారా యణం చేస్తున్నా రు. పగల్ పత్తు, రాపత్తుగా పిలుస్తారు. ఈ పారాయణంలో పెద్దజీయర్ స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఆలయ డిప్యూ టీ ఈఓ లోకనాథం, వేదపండితులు పాల్గొన్నారు.


# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




## గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలంటూ

# విద్యార్థుల భారీ ర్యాలీ



కోట, డిసెంబర్ 20 ప్రభాతవార్త

అశాస్త్రీయంగా గూడూరు నియోజకవర్గాన్ని గత ప్రభుత్వం తిరుపతి జిల్లాలో కలిపిందని జెఎసి నాయకులు, యుటిఎఫ్ నాయకులు జనార్ధనం, జెమ్మి ప్రసాద్, ఆరోపించారు. కోట మండల జేఎసి ఆధ్వర్యంలో ఐదు రోజుకు శనివారం రిలే నిరశన దీక్షలు కొనసాగాయి. ఈ జేఎసీకి మద్దతుగా కోట మండలంలోని విద్యాసంస్థల విద్యార్థులు తరగతులను బహిష్కరించి జెఎసి శిబిరంకు చేరుకుని సంఘీబావం ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం ఆనాలోచితంగా వ్యవహరించి ప్రజలు అభిప్రాయాలను తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించినందన కేవలం 11 సీట్లకే పరిమితం అయిందని విద్యార్థులు గుర్తు చేశారు, సీఎం చంద్రబాబు నాయుడు ఆయన కుమారుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు గూడూరు ప్రజలకు ఇచ్చిన హామీని నేరవేర్చలాని కోరారు. ప్రజల మనోభావాలు తెలుసుకొకపోతే వైకాపాకు పట్టిన గతే పడుతోందన్నారు. తిరుపతి వద్దు.. నెల్లూరు ముద్దు అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఒక్క చిన్న పనికి అయినా సామాన్యుడు జిల్లా అధికారులను కలిసేందుకు సుమారు 120 కిలోమీటర్లు ప్రయాణం చేసి తిరిగి రావాలంటే ఎంతో వ్యయప్రయాసలతో కూడుకున్నదని తెలిపారు. జెఎసీ నాయకులు జనార్ధనం మాట్లాడుతూ గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపేంత వరకు కోటలో దీక్షలు కొనసాగుతాయని చెప్పారు. ఈ దీక్షలో జెమ్మి ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరి మీజారు మల్లికార్జున్‌రావు,ఆవుల సుబ్బయ్య, యుటిఎఫ్ అధ్యక్షుడు మువ్వల మనోహర్, పనబాక హేమంత్, పాల మల్లి,ఉపాధ్యాయ సంఘాలు, ఎంవిరావు పౌండేషన్ చేర్మెన్, ముప్పవరపు లీలామోహన్ కృష్ణ, విద్యార్థి సంఘాలు,పాయి, హరి, సుబ్బయ్య, చంద్ర, మున్నా, హర్ష, ద్వానీ,తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండే చుక్కలు

## - నేడు పోలియో చుక్కల కార్యక్రమం

చిత్తూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా 0-5 సంవత్సరాల పిల్లలకు ఆదివారం పోలియో చుక్కలు వేయడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అన్ని ఏర్పాట్లను చేపట్టి పూర్తి చేసింది. మన రాష్ట్రంలో ప్రస్తుతం పోలియో వ్యాధి లేకపోయిన పరిసరాల్లో కొన్ని రాష్ట్రాల్లో పోలియో వ్యాధి వుండటంతో మళ్ళీ పోలియో మహమ్మరి రాష్ట్రంలో కన్పించకుండా వుండేందుకు కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో ఏడాదిలో ఒక్కసారి పోలియో చుక్కల కార్యక్రమంను చేపట్టాలని నిర్ణయించి ఈ మేరకు దానికి ముహుర్తం ఆదివారం ఖరారు చేసింది. జిల్లాలో 69 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 0-5 సంవత్సరాల పిల్లలు 2,21,502 మంది వున్నారు. వీరందరికీ ఆదివారం పోలియో చుక్కలు




వేయడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ 142 రూట్ల ద్వారా 212 వాహనాలను ఉపయోగించి 1,415 బూత్‌లు ఏర్పాటు చేసి 5,800 మంది సిబ్బందితో 2,94,600 పోలియో వాక్సిన్ వేయడానికి ఏర్పాట్లు పక్కాగా చేపట్టింది. ఈ పోలియో చుక్కల కార్యక్రమంను పక్కాగా నిర్వహించడానికి సిడిపిఓలు, ఎంఇఓలు, వైద్యాధికారులు పర్యవేక్షిస్తారు. పోలియో బూత్‌లల్లో పిల్లలకు పోలియో చుక్కలు వేయించ డానికి ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు వుంటారు. ఆదివారం పోలింగ్ బూత్‌ల ద్వారా గుర్తించిన చిన్నారులందరికీ సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారు. ఆదివారం పోలియో బూత్‌కు గైర్హాజరైన చిన్న పిల్లలకు ఎఎన్ఎంలు, ఆశాలు సోమ, మంగళవారాల్లో వారి ఇంటి వద్దకు వెళ్ళి పోలియో చుక్కలు వేయనున్నారు.

# రోడ్లుపై వరి నాట్లు వేసిన కాంగ్రెస్



శ్రీకాళహస్తి రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలంలోని వేడాం పెద్ద మిట్ట కండ్రిగ గ్రామం వద్ద శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు నడిరోడ్డుపై వరి నాట్లు వేసి తమ నిరసనను తెలిపారు. రోడ్లు పంటపొలాలుగా మారినా పట్టించుకోలేదని వాపోయారు. వేదికలపై గొప్పలు చెబుతున్న నాయకులకు, పాలకులకు ఈ రోడ్డు దుస్థితి తెలియదా? అని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలపా దామోదర్‌రెడ్డి ప్రశ్నించారు. వేడాం మార్గంలోని ఆర్అండ్‌బి రోడ్లు పరిస్థితి దయనీయంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ఎక్కడ రోడ్డో ఎక్కడ గుంతో ఎక్కడ ఇంకా తగ్గని వర్షం నీరో తెలియని పరిస్థితి చోటు చేసుకుంది. అంతేకాక కొందరు వ్యవసాయ తూములను ఆక్రమించినందువల్ల మార్గం గుండా వాహనాలు కూడా పోలేని విధంగా దెబ్బతిన్నందువల్ల, నేటికీ ఆ మార్గం పూర్తిగా జలమయమై రాకపోకలకు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో రోడ్డు నందు వరి నాట్లు నాటి, చేపలు పట్టినట్లు కాంగ్రెస్ నేతలు తలప. దామోదర్ రెడ్డి శనివారం అన్నారు. దీదిది అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ ఈ మార్గం గుండా నిత్యం వేలాదిమంది జీవనోపాధి కొరకు మరియు అత్యవసర సమయాల్లో ఈ రోడ్డు నందు ప్రయాణం చేస్తూ ఉంటారు అని, పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి ఈ రహదారినీ పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వల్లే ఈ విధంగా తయారయిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్, రేణిగుంట మండల యువజన అధ్యక్షులు ఆసిఫ్, కళ్యాణ్, నాగరాజు, అల్లావుద్దీన్, చరణ్, మహాలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పరకామణిలో ఇక తప్పని ప్రక్షాళన !

## కానుకల లెక్కింపు ప్రక్రియ పారదర్శకం-ఏఐ వినియోగించేలా హైకోర్టు ఆదేశాలు




ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

ప్రతిరోజూ 70వేలమంది భక్తులు తిరుమలేశుని దర్శనం చేసుకుంటుండటం.. .ముడుపులుగా హుండీకి సరాసరి 4కోట్లరూపాయల వరకు కానుకలు చేరుతుండటం జరుగుతుంది. ఈ కానుకలు లెక్కించేందుకు తిరుమలలో అధునాతన పరకామణి భవనం నిర్మించిన టిటిడి 2023లో పరకామణిలో విదేశీకరెన్సీ దొంగతనం జరిగింది. దీంతో వడ్డీకాసుల వెంకన్నకు భక్తులు ఎంతో భక్తివిశ్వాసాలతో ముడుపుగా సమర్పించే కానుకలు పరకామణి లెక్కింపు ప్రక్రియను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని రాష్ట్ర హైకోర్టు టిటిడికి కీలక ఆదేశాలిచ్చింది. కానుకల లెక్కింపుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-కృత్రిమ మేధస్సు ను(ఏఐ)వినియోగించాలని స్పష్టం చేసింది. ఎంతో అమూల్యమైన, భక్తివిశ్వాసాలతో ముడిపడిన ఈ సున్నితమైన కానుకల లెక్కింపు సమయంలో దొంగతనాలకు అరికట్టేందుకు రెండు దశలలో సంస్కరణలు చేయాలని సూచించింది. కానుకల లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించి కృత్రిమ మేధస్సు ను,అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని టిటిడికి స్పష్టం చేసింది. అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటుచేయాలని కూడా సూచించింది. ఎనిమిదివారాల్లోపు ముసాయిదా రూపొందించి కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. 2023 ఏప్రిల్ 29న 920 అమెరికన్ డాలర్లు చోరీకేసులో నిందితుడు రవికుమార్ అతని కుటుంబసభ్యుల ఆస్తులవివరాలు, ఆస్తుల అమ్మకాలు,రిజిస్ట్రేషన్ల వివరాలను సీల్డు కవర్‌లో వారంరోజుల్లోపు హైకోర్టు ధర్మాసనం ముందుంచాలని ఏసిబి అధికారులను హైకోర్టు ఆదేశించడం సంచలనం. తదుపరి ఈ కేసు విచారణను ఈనెల 26కి హైకోర్టు ధర్మాసనం వాయిదావేసింది.

**-తొలినుండి పరకామణి చోరీపై :**

తిరుమల పరకామణి భవనం నుండి 2023 ఏప్రిల్ 29న విదేశీ కరెన్సీ లెక్కింపు సమయంలో 920 అమెరికన్ డాలర్లు సివి రవికుమార్ అనే గుమస్తా చోరీచేశాడు. దీనిపై అప్పట్లోనే పరకామణి ఏవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ తిరుమల వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు తదుపరి సమగ్రంగా విచారణ చేయకుండా లోక్‌అదాలత్‌తో రాజీ చేయడం వరకు,ఆపై నిందితుడు రవికుమార్ నుండి 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను ఏడు గిఫ్ట్‌డీడ్‌లుగా టిటిడి బోర్డు పెద్దలు స్వీకరించడం జరిగిపోయింది. ఈ తతంగంపై శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించడంతో సమగ్ర దర్యాప్తుకు సిఐడి డిజిని ఆదేశించింది. సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్ తిరుమల,తిరుపతికి చేరుకుని గత నెలలో 26రోజులు సమగ్రంగా పలువురు టిటిడి మాజీ పెద్దలను, ఇఓను, పోలీస్ అధికారులను, పరకామణి భవనంలో ఉద్యోగులను చివరకు నిందితుడు రవికుమార్‌ను, ఆయన కుటుంబసభ్యులను లోతుగా విచారణ చేశారు. విచారణ వివరాలను సీల్డుకవర్‌లో సిఐడి హైకోర్టుకు సమర్పించింది. ఈ నివేదికలు పరిశీలించిన తరువాత నిందితుడు ఆస్తులు గుర్తించి తదుపరి చట్టప్రకారం చర్యలకు ఏసిబితోబాటు ఐటి,ఇడి విభాగాలకు ఆదేశాలిచ్చింది. హైకోర్టుకు సిఐడి ,ఏసిబి అధికారులు సీల్డుకవర్‌లో సమర్పించనున్న కీలక ఆధారాలపై ఉత్కంఠ రేపుతోంది.

## ఉద్యోగులకు ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు

# పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యం

### కలెక్టర్ సుమిత్‌కుమార్



చిత్తూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

ఉద్యోగులకు ఆరోగ్యంతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌లతో కలిసి శనివారం డిఎస్ఎ క్రీడా మైదానంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న రెవెన్యూ ఉద్యోగుల సాంస్కృతిక, క్రీడా కార్యక్రమంను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో ముందు వరుసలో నిలిచే రెవెన్యూ ఉద్యోగులకు పని ఒత్తిడి నుండి ఉపశమనం కల్పించడానికి సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే గత నెలలో రెండు రోజుల పాటు యోగాంధ్రా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో పని ఒత్తిడికి గురవుతున్న రెవెన్యూ ఉద్యోగులకు కొంత ఉపశమనం కల్పించడంతో పాటు ఆరోగ్యం మెరగుపరచడానికి, నాయకత్వ లక్షణాలు పెంపుకు రెండు రోజుల పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. చిత్తూరు, నగరి, పలమనేరు, కుప్పం ఆర్డీఓల నేతృత్వంలో క్రీడాకారుల బృందాలను ఎంపిక చేయడం జరిగిందని, నెల రోజులుగా క్రీడాల్లో పాల్గొనడానికి రెవెన్యూ ఉద్యోగులు ప్రాక్టీస్ చేస్తున్నారన్నారు. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఆదివారం రెవెన్యూ ఉద్యోగుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ అనునిత్యం పని ఒత్తిడితో వుండే రెవెన్యూ ఉద్యోగులకు ఆట విడుపుగా క్రీడా పోటీలు దోహదం చేస్తాయన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులకు ప్రతి ఏడాది క్రీడలు నిర్వహించి వారిలో నెలకొన్న పని ఒత్తిడిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని, ఇదే అనవాయితీని ప్రతి ఏడాది కొనసాగించాలన్నారు. ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ గ్రామం నుండి జిల్లా స్థాయి వరకు ప్రజా సమస్యల పరిష్కారంలో రెవెన్యూ సిబ్బంది పాత్ర వుంటుందని, ఈ కారణంగా ఉద్యోగుల ఒత్తిడిని తగ్గించి వారికి మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం పెంపొందించే దిశగా ఒక చక్కని వేదికను కలెక్టర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పడాల్, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, చిత్తూరు, పలమనేరు ఆర్డీఓలు శ్రీనివాసులు, గంగాభవానీ తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు చెరువుకు పునర్జీవం

## రెండోసారి నిండిన చెరువు

## గ్రామస్తుల ప్రత్యేక పూజలు.



పేరూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త:

పేరూరు చెరువు ఈ ఏడాది కాలంలో మరోసారి నిండిపోవడం ద్వారా గ్రామాభివృద్ధిలో కీలక ఘట్టంగా నిలిచింది. కూటమి ఎమ్మెల్యే పులివర్తి నాని సహకారం, పేరూరు టీడీపీ అధ్యక్షుడు నాగూర్ శ్రీనివా టసులు కృషితో రెండోసారి నింపి, కలుజు ద్వారా అదనపు నీటిని బయటకు పంపే విధంగా విజయవంతంగా చర్యలు చేపట్టారు.చెరువు నిండటంతో పేరూరు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అపార ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయానికి, భూగర్భ జలాల పెరుగుదలకు ఈ చెరువు ఎంతో ఉపయోగకరంగా మారిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పేరూరు గ్రామ ప్రజలు చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, నీటి సమృద్ధి కోసం దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చెరువు పునరుజ్జీవంతో గ్రామ భవిష్యత్తు మరింత సుభిక్షంగా మారుతుందని, అభివృద్ధి దిశగా మరో ముందడుగు పడిందని గ్రామస్తులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# టాస్క్ ఫోర్స్ వలలో రెడ్ శాండల్ స్మగ్లర్లు..

## ముగ్గురు అరెస్ట్....కారు, మోటార్ బైక్ స్వాధీనం..




రేణిగుంట డిసెంబర్ 20 ప్రభాతవార్త.

టాక్స్ ఫోర్స్ హెడ్ సుబ్బరాయుడు కార్యాచరణలో భాగంగా టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏఎస్పి కులశేఖర్ పర్యవేక్షణ నందు డీఎస్పీ షరీఫ్, ఆర్ ఐ సాయి గిరిధర్, ఆర్ఎస్సై లింగాధర్, ఎస్పీబీ కులశేఖర్ తమ సిబ్బందితో రేణిగుంట.. కడప జాతీయ రహదారిపై రేణిగుంట మండలం ఆంజనేయపురం చెక్పోస్ట్ వద్ద శనివారం ఉదయం ఐదు గంటలకు వాహన తనిఖీలు చేస్తుండగా బైక్ పై వస్తున్న ఓ వ్యక్తి పోలీసులను గమనించి పారిపోయే ప్రయత్నం చేశాడు. బైక్ వెనుక వేగంగా వస్తున్న కారు పోలీసులు దొరకకుండా పారిపోయే ప్రయత్నంలో పక్కనే ఉన్న లారీని ఢీకొంది. టాక్స్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంటాడి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన వ్యక్తులు పారిపోయారు. బైక్ పై వచ్చిన వ్యక్తిని కూడా అదుపు తీసుకున్నారు. కారులో దాదాపు 12 ఎర్రచందనం దుంగలు లభించాయి. కారు, మోటార్ సైకిల్ ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో ఇద్దరు తమిళనాడు సేలం కు చెందిన వ్యక్తులుగా, మరొకరు రేణిగుంటకు చెందిన వ్యక్తిగా నిర్ధారించారు. డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఏపీ ఎస్ఐ శ్రీనివాస్, ఎస్సై సిహెచ్ రఫీ కేసు నమోదు చేసుకొని నిందితులను విచారిస్తున్నారు.

# మహద్వారం వద్ద పాదాల శుభ్రతకు నీటి దారలు ఏర్పాటు

కాణిపాకం, డిసెంబర్ 20 ప్రభాతవార్త:



తిరుమల తరహాల్లో కాణిపాకం ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులు ముందుగా ఆలయ మహద్వారం వద్ద కాళ్ళను శుభ్రం చేసుకునేందుకు వినూత్నంగా నీటి దారలను ఏర్పాటు చేశారు. తిరుమలలో స్వామివారి దర్శనార్థం వెళ్ళే భక్తులు మహద్వారం వద్ద ఏర్పాటు చేసిన నీటి దారల ద్వార కాళ్ళను శుభ్రం చేసుకుని ఆలయం లోనికి వెళుతుం టారు. అదే తరహాలో కాణిపాకం ఆలయంలో కూడా మహద్వారం వద్ద ప్రత్యేకంగా నీటి దారలను ఏర్పాటు చేశారు. దీనితో ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులు ఆలయం లోనికి వెళ్ళే ముందుగా మహద్వారం వద్ద కాళ్ళను నీటితో శుభ్రం చేసుకునేందుకు ఈఏర్పాట్లు చేశారు.దీనితో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈఏర్పాట్లును ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌లు పరిశీలించారు. అనంతరం వారు లడ్డూపోటును పరిశీలించారు. అలాగే నూతనంగా ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ సేవలను భక్తులు ఏవిధంగా వినియోగించుకుంటున్నారోనని పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఈ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జంట ఏనుగుల దాడిలో పంటలకు నష్టం



రామకుప్పం,డిసెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని ననియాల అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న జంట ఏనుగులు పంట పొలాలపై దాడులు చేస్తున్నాయి. దీంతో రైతులకు నష్టం కలుగుతోంది. చంద్రమోహన్, సింగారవేలు అనేరైతులకుచెందిన అరటి, టెంకాయ చెట్లను కిందకు కూలదోశాయి. అలాగే వ్యవసాయ పరికరాలు చిందరవందర చేశాయి. ఏనుగుల దారి మళ్లించాలని రైతులు కోరుతున్నారు.

# నిబంధనలకు తిలోదకాలు: ప్రజల ప్రాణాలతో చెలగాటం

## రౌతుసూరమాల ప్రజల బతుకుల దుర్భరం

నిబంధనలకు విరుద్ధంగా క్వారీలు



తొట్టంబేడు డిసెంబర్ 20 ప్రభాతవార్త

కొందరు కాంట్రాక్టర్లు నిబంధనలకు తూట్లు పొడిచి,ప్రకృతిని ధ్వంసం చేస్తూ క్వారీలు తవ్వుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ భూముల్లో యదేచ్ఛగా క్వారీలు ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ ఆదాయాన్ని గండికొడుతూ కాసుల సంపాదనే లక్ష్యంగా క్వారీయజమానులు పనిచేస్తున్నట్లు విమర్శలు గుప్పు మంటున్నాయి. ఈ మేరకు తొట్టంబేడు మండలం రౌతు సూరమాల వద్ద జివిఆర్, బిఎస్ఎన్ఎల్ , సాయిబాబా, ఎస్ ఏ పి ఎల్ నాలుగు క్వారీలు ఉన్నాయి. వీటి చుట్టూ సుమారు సురమల, కోలా కండ్రిగ

**తొట్టంబేడు మండలంలలో విచ్చల విడిగా క్వారీలు సాగుతున్నాయి.గతంలో మండలంలోని తంగేళ్ళపాళెం పరిసరాల్లో మాత్రమే క్వారీలుండేవి. అయితే ఇందులో లాభాలను గుర్తించిన కాంట్రాక్టర్లు ఎక్కడ అవకాశం ఉంటేఅ క్కడ కొండలను పిండి చేస్తున్నారు. కొండలు కరిగిపోగా భూములోకి వెళుతున్నారు. ఎంత వరకు రాతి పొరలుంటే అక్కడ వరకు యంత్రాల సహాయంతో తవ్వేస్తున్నారు. ప్రకృతి సంపదను ఎవరికి ఇష్టమొచ్చినట్లు వారు సద్దినియోగం చేసుకుంటూ సామాన్యుల జీవితాలను దుర్భరం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో మండలంలోని రౌతు సూరమాలలో సాగుతున్న క్వారీల తవ్వకాలతో గ్రామస్తులు రోజు రోజు గండంగా గడుపుతున్నారు. నిత్యం రక రకాల రోగాలతో తల్లడిల్లుతున్నారు.**

వెంగమాంబ పురంనాలుగు గ్రామాలు వెలసి ఉన్నాయి. ఈ క్వారీలు రాత్రి పూట బ్లాస్టింగ్ చేసినప్పుడు గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడి భూకంపం వచ్చిందన్న భయంతో బయటకు రాత్రిలో నిద్ర లేక పరుగులు తీస్తున్నట్టు చెబుతున్నారు. అసలు తొట్టంబేడు మండలంలో ఎన్ని క్వారీలు, క్రషరులు ఉన్నాయో అటు రెవెన్యూ ఇటు మైనింగ్ అధికారుల వద్ద సరైన సమాచారం కూడా లేదు. క్వారీల కోసం కేటాయించిన స్థలంలో తవ్వకాలు జరుగుతున్నాయా లేదా నిబంధనలకు మించి తవ్వకాలు జరుగుతున్నాయా అనేది అధికారుల పర్యవేక్షణ కరువైందని గ్రామస్తులు వాపోతున్నారు. గతంలో ఇక్కడ జి.వి.ఆర్ క్రషర్ వారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడం పై గతంలో ఇక్కడ వెలుగులోకి వచ్చినట్లు గ్రామస్తుల సమాచారం. దీని గురించి అధికారులకు తెలియంది కాదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇక్కడే కాకుండా తొట్టంబేడు మండలంలో సుమారు 60 నుంచి 90 క్వారీలు క్రషర్లు ఉన్నట్లు సమాచారం. వీటి పరిస్థితులు కూడా ఇలాగే ఉన్నాయి.

రాత్రికి రాత్రే బ్లాస్టింగ్లు నిర్వహించి ఇతర రాష్ట్రాలకు మెటల్స్ తరలించి లక్షల,కోట్లు జేబులు నింపుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని గుసగుసలు వినబడుతున్నాయి. మండల ఖనిజ సంపద ద్వారా భారీ ఆదాయం వస్తుంది. దీన్ని గుర్తించిన అక్రమార్కులు ఆడిందే ఆట పాడిందే పాట వీరికి అధికారులు వత్తాసు పలుకుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టి గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని వాపోతున్నారు.

## శుచి శుభ్రత పాటిస్తే ఆనందం మన సొంతం



**కల్లూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త** సుచి శుభ్రత పాటిస్తే ఆనందం మన సొంతం అవుతుందని సిడిపిఓ వాణి శ్రీ దేవి పేర్కొన్నారు. శనివారం ఐసిడిఎస్ ప్రాజెక్టు పులిచెర్ల పరిధిలోని పులిచెర్ల, రొంపిచర్ల, సదుం మండలాలలో హ్యాపీ యూట్రస్, హెల్తీ పీరియడ్స్ అనేఅంశంపైఅంగన్‌వాడివర్కర్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యుక్త వయసు వచ్చిన బాలికలు పీసీఓడి సమస్య ఉన్నవారు ఆరోగ్య సూత్రాలు పాటించాలని అన్నారు. అనంతరం ఫెమి సంస్థ నిర్వాహకులు అనంత్, ఎం. జయశ్రీలు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వలన అన్ని రకాల అనారోగ్యాలకి దూరంగా ఉండవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ విజయ లక్ష్మి, శిరీష, మల్లీశ్వరి, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిండు ప్రాణానికి రెండు చుక్కలు:



**పాలసముద్రం , డిసెంబర్ 20 ప్రభాతవార్త** మండలంలోని పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేసుకోవాలని స్థానిక వైద్యాధికారి తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ చిన్నపిల్లల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు ఆదివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలియో చుక్కలు వేస్తారని, మండలంలో 2079 మంది చిన్న పిల్లలు ఉన్నట్టు గుర్తించి వారి సౌకర్యార్థం మండలం పూర్తిగా 19 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి



**సదుం, డిసెంబర్ 20 ప్రభాతవార్త** ఈ నెల 21 ఆదివారం జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని చెరుకువారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చరణ్ అన్నారు. శనివారం సదంలో పల్స్ పోలియో కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు.ఈ నెల 21 ను2డి 23 వ తేది వరకు జరుగును మొదటి రోజు ఆదివారం 05 స.. పిల్లలకు పోలియో చుక్కలు వేసున్నట్టు తెలిపారు. అదేవిధంగా22,23 తేదీలలో ఇంటింటికి వెళ్లి తప్పిపోయిన పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామన్నారు.మండల పరిధిలో 44 బూత్, 4 రూట్స్ ఒక మొబైల్ టీమ్స్ గా ఏర్పాటి చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి, ఆరోగ్య పర్యవేక్షణ సిబ్బంది నీలకంఠ, శికామని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ రసీదు, మనీష, శ్రీవాణి, ఆరోగ్య కర్తలు హేమలత, నాగారత్న, సరస్వతి, సుజాత. ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోలాహలంగా " కోలా " జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త**పుంగనూరు జనసేనపార్టీ సీనియర్ నాయకుడు కోలా సోమశేఖర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆపార్టీ మండల నాయకుడు గందోడి చరణ్‌రాయల్ నేతృత్వంలో స్థానిక బస్టాండు నందు భారీ కేక్‌ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఆపదలో వున్నవారికి ఆపన్న హస్తం ఇచ్చే కోలా సోమశేఖర్ మరిన్ని పుట్టినరోజు వేడుకలు చేసుకోవాలని ఆకాంక్షించారు. పుంగనూరు సింగిల్ విండో ఛేర్మన్ పగడాల రమణ, నియో జకవర్గ జనసేనపార్టీ ఇన్‌ఛార్జీ చిన్నారాయల్, నరేష్‌రాయల్, హేమంత, శేషాద్రి, శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కోలా సొంతవూరు రొంపిచర్లకు వెళ్ళి తమ అభిమాన నాయకుడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.



## ఫల్స్‌పోలియోపై అవగాహనా ర్యాలీ

**చౌడేపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త** మండల వ్యాప్తంగా ఈనెల 21న నిర్వహించనున్న ఫల్స్ పోలియో కార్యక్రమంపై ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ జరిగింది. మండల వ్యాప్తంగా 4849 మంది 5యేళ్ళ లోపు పిల్లలున్నారని మండల వైద్యాధి కారిని మోనా తెలిపారు. వారందరికీ 5మార్గాల ద్వారా 50పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి భాగస్వాములు చేస్తామన్నారు. తల్లిదండ్రులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో స్వచ్ఛాంధ్ర-సర్ణాంధ్ర

**చౌడేపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వ చ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కళా శాల ప్రాంగణంలో పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించారు. ఎంపిడిఓ లీలామా ధవి, ప్రిన్సిపాల్ జయప్రకాష్‌లు ఆవరణంలో మొక్క లను నాటారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో పుదిపట్ల విద్యార్థినుల ప్రతిభ



**చౌడేపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త** వృత్తి నైపుణ్య ప్రదనర్శనలో భాగంగా మండలంలోని పుదిపట్ల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభను కనబరచారు. శనివారం చిత్తూరులోని జ్యోతిరావుపూలే భవనంలో జిల్లాస్థాయిలో వృత్తి నైపుణ్యత ప్రదర్శన కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమంలో మండలంలోని పుదిపట్ల, ఎ.కొత్తకోట, చారాల, మఠ్రిమాకులపల్లి, మేకలచిన్నే పల్లి, చౌడేపల్లి ఉన్నత పాఠశాలల నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థినులు పాల్గొన్నారు. వీరిలో పుదిపట్లకు చెందిన ఎస్.తాఫీమ్, వి.చందనలు వృత్తి నైపుణ్య ప్రదర్శనలో జిల్లాస్థాయి 3వ బహుమతిని సాధించారు. ఎంఇఓలు కేశవరెడ్డి, తిరుమల, ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయులు, స్థానికులు వారిని అభినందించారు.

## శుభారాం డిగ్రీ కళాశాలలో స్వచ్ఛతా కార్యక్రమం



**పుంగనూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త** పుంగనూరు పట్టణ పరిధిలోని శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వెంకటేశులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం పరిసరాలను పరిశుభ్రంగా, ఆరోగ్యంగా, సంపన్నంగా మార్చడమే ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. ముఖ్యంగా పరిశుభ్రత, పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టారని ఆయన పేర్కొన్నారు. చెత్తను వేరు చేయడం, రీసైక్లింగ్ చేయడం, వ్యర్థాల నుండి సంపత్తి సృష్టించడం వేస్ట్ టు వెల్త్ వంటి అంశాలపై అవగాహన కల్పించామని డా. వెంకటేశులు తెలిపారు. కాలుష్యాన్ని తగ్గించడం, హరిత వాతావరణాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యమన్నారు. విద్యార్థులు కళాశాల ఆవరణను పరిశుభ్రపరిచి, మొక్కలను నాటారు.అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## హెల్మెట్ లేకపోతే లైసెన్స్ రద్దు

**పుంగనూరు రూరల్ డిసెంబర్ 20 ప్రభాతవార్త** పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపి పట్టుబడిన వారి లైసెన్సులు రద్దు చేస్తామని సుబ్బారాయుడు అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. పట్టణ పరిధిలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతు న్నాయని, ద్విచక్ర వాహన చోదకులే మృత్యువాత పడుతున్నారు. సురక్షిత ప్రయాణం కోసం ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీఐ సూచించారు. హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల సమయంలో తలకు రక్షణ లభిస్తుందరున్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని విజ్ఞప్తి చేశారు.

## బుర్రవారిపల్లి బస్టాండ్ పనుల్లో నాణ్యత లోపం

**పుంగనూరు రూరల్ డిసెంబర్ 20 ప్రభాతవార్త** మండలంలోని బండ్లపల్లి పంచాయతీ బుర్రవారిపల్లి రహదారిలో ఎంపీ నిధులతో నిర్మిస్తున్న బస్టాండ్ పనుల్లో నాణ్యత లోపించిందని స్థానికులు ఆరోపిస్తు న్నారు. బస్టాండ్ నిర్మాణంలో ఉన్న గోడలకు పగుళ్ల వచ్చాయని, టాప్ సీలింగ్ కాంక్రీట్ వాలిపోయిందని ఫిర్యాదు చేస్తున్నారు. నాణ్యతలేని పనుల కారణంగా నిర్మించిన అనతి కాలంలోనే కూలిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అధికారులు తక్షణమే పరిశీలించి, కాంట్రాక్టర్ రద్దు చేయాలని కోరుతున్నారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు

**యాదమరి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** మండల పరిధిలో ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేసి పోలియో మహమ్మారి రాకుండా తరమికొట్టాలని పిహెచ్‌సి డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ పిలుపునిచ్చారు. యాదమరి పిహెచ్‌సిలో శనివారం ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లకు పల్స్ పోలియో చుక్కలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిహెచ్‌సి డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ శ్రీనివాసమూర్తి, హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మీపతి, సెల్వరాణి, సురేంద్ర, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భవాని, ఎంఎల్‌హెచ్‌పి విష్ణుప్రియ, సౌందర్య, సుస్మిత, దిల్షాద్, దివ్య, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియోకు 33068మంది చిన్నారులు గుర్తింపు

కుప్పం, డిసెంబర్ 20 ప్రభాతవార్త

ఆదివారం నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమంకు కుప్పం నియోజకవర్గంలో 0-5 ఏళ్లలోపు మంది చిన్నారులు 33068మంది ఉన్నట్లు గుర్తించామని డిప్యూటీ డిఎంహెచ్‌ఓ గంగాదేవి తెలిపారు. 77705 గృహాల్లో ఈ చిన్నారులు ఉన్నారన్నారు. కుప్పం అర్బన్ పిహెచ్‌సి, శాంతిపురం, గుడుపల్లి, మల్లానూరు, విజలాపురం, రామకుప్పం, వీర్నమల, కంగుంది, రాళ్లబూదుగూరు, ఎన్.కొత్తపల్లి,

## ఇ- సైకిళ్లు పర్యావరణ హితం: కమీషనర్



**కుప్పం, డిసెంబర్ 20 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు కుప్పం ప్రజలకు రాయితీతో అందించనున్న ఇ- సైకిళ్లు పర్యావరణ హితమని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం చీలేపల్లి సచివాలయంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్‌తో కలసి ఇ- సైకిళ్లపై ప్రజలకు అవగాహనకల్పించడంతోపాటు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ఇ- సైకిల్ వాడకంతో ప్రతినెలా రెండువేలు ఆదా చేసుకోవచ్చున్నారు. సైకిల్ తొక్కడంద్వారా ఆరోగ్యం కూడా చక్కగా ఉంటుందన్నారు. 35వేల విలువ చేసే ఇ- సైకిల్‌ను రాయితీతో 24వేలకే అందిస్తున్నారన్నారు. డిపాజిట్‌గా 5వేలు కట్టి మిగతా నగదు890రూ.లు విడతల వారీగా చెల్లించవచ్చున్నారు. కార్యక్రమంలో కార్పోరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, నేతలు ప్రతాప్ సింహా, రామచంద్ర, రమేష్, లోకేష్, దేవా తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛకుప్పం సాధన మన బాధ్యత

– ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం



**కుప్పం, డిసెంబర్ 20 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు పిలుపుమేరకు స్వర్ణకుప్పం – స్వచ్ఛకుప్పం సాధన కుప్పం ప్రజలందరి బాధ్యత అని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు.శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంను ఆయన మండలంలోని కంగుంది గ్రామంలో చేపట్టారు. ఈసందర్భంగా ఆంజనేయస్వామి గుట్టల ప్రాంతంలో, బౌల్డరింగ్ క్యాంప్ ప్రాంతంలో ఆయన పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛాం ధ్ర కార్యక్రమంలో భాగంగా కుప్పంలో ప్రతి పంచాయతీకి సిఎం చంద్రబాబు ఇ – ఆటోలను పంపిణీ చేశారన్నారు. వీటిద్వారానే నిత్యం ప్రజల ఇళ్ల నుంచి నేరుగా చెత్తను కార్మికులు సేకరించడం జరుగుతోందన్నారు. ప్రజలు కూడా గ్రామాల్లో పారిశుధ్యంకు ప్రాధాన్యత ఇస్తే వారి ఆరోగ్యాలు సైతంబాగుంటాయన్నారు. కార్యక్రమంలో నేతలు విసి మంజునాథ్, స్థానిక యువత పాల్గొన్నారు.

## విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి

– ద్రవిడ వర్సిటీ వి.సి.ఆచార్య దొరస్వామి



**కుప్పం,డిసెంబర్ 20 ప్రభాతవార్త** విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండి సామాజిక సేవాభావాన్ని అలవర్చుకోవాలని ద్రవిడ వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య ఎం. దొరస్వామి పేర్కొన్నారు. శనివారం వర్సిటీలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు యామిగానిపల్లిలో నిర్వహించే స్పెషల్ క్యాంప్‌ను వి.సి. జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సేవా కార్యక్రమా లుచేపట్టడంతో పాటు ప్రజలకు వివిధ అంశాలపై అవగాహనకల్పించాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్, పిఒ డా॥ హేమలత, అడకమిక్ డీన్ శ్యామల, కోఆర్డినేటర్ జయలలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు అధికంగా 'పట్టు'సాగు చేపట్టాలి

– ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు



కుప్పం, డిసెంబర్ 20 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో రైతులు అధిక సంఖ్యలో పట్టుసాగు చేపట్టాలని ఎ ఎంసి ఛైర్మన్ జిఎం రాజు కోరారు. శనివారం స్థానిక చంద్రన్న మార్కెట్ యార్డులో పట్టురైతులు, పట్టుపరిశ్రమ శాఖ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన పట్టుగూళ్ల షెడ్ల నిర్మాణాల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చేలా వసతులు కల్పించడం జరుగుతోందన్నారు. కుప్పం మండలంలో ప్రస్తుతం 601 ఎకరాల్లో మాత్రమే పట్టుసాగు అవుతోందని దీని విస్తీర్ణం మరి ంత పెంచాలన్నారు. కుప్పానికి కృష్ణాజలాలు తేవడంతో పాటు సిఎం చంద్రబాబు రైతులపంటలసాగుకు సాయం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, కడ సభ్యుడు రామచంద్ర, గోపి, ఎడి మోహన్‌బాబు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.,

## టెన్త్‌లో వందశాతం ఫలితాలు సాధించాలి



**శాంతిపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఈ సారి శాంతిపురం మండలం వ ందశాతం ఫలితాలు సాధించాలని ఎంపిడిఓ పిఆర్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం కెనమాకులపల్లి జడ్పీహైస్కూల్‌లో ఆయన ఉపాధ్యాయులు, విద్యార్థులతో సమావేశం జరిపారు. ఫైనింగ్, రైజింగ్ కేటగిరీలో ఉన్న విద్యార్థులకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా రోజుకు నాలుగు సబ్జెక్టులు బోధించి వారి ప్రగతిని సమీక్షించాలన్నారు. వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తరచూ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు జరిపి పిల్లలు ఇళ్ల వద్ద కూడా చదివేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం జయసుధ, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరమహంసయోగానందలో ఎ.ఐ.పై శిక్షణ



**శాంతిపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త** స్థానిక పరమహంసయోగానంద విద్యాలయలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)పై ఉపాధ్యాయులకు శిఓణ తరగతులు నిర్వహించారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాల బోధన సమయంలో ఎఐను ఉపయోగించి కఠినమైన అంశాలనుసులువుగాఅర్థమయ్యేరీతిలోఎలా బోధించాలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. తిరుపతి థింక్ ఇన్ఫినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ సందీప్, నెల్లూరు రెయిన్‌బో స్కూల్ ఎడ్యుకేటర్ మంజుల తంగవేల్ వివిధ అంశాలపై శిక్షణ కల్పించారు. ప్రిన్సిపాల్ ఆజాద్ హుసేన్ ఎఐ ప్రాధాన్యత వివరించారు. కార్యక్రమంలో వి.కోట, కుప్పంకు చెందిన పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ

**రామకుప్పం, డిసెంబర్ 20 ప్రభాతవార్త** మండలంలోని ఉన్సిగానిపల్లి సచివాలయంలో శనివారం రైతులకు క్లస్టర్ కో ఇన్‌చార్జ్ శంకరాచలం, నేతలు యూరియా పంపిణీ చేపట్టారు. రైతులకు అవసరమైన మేర యూరియాను ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు.కార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షుడు మనేష్ నాయుడు,నేతలు రామలింగం, మహేంద్రనాయుడు, గోపాల్‌రెడ్డి, లోకేష్,నవీన్, వెంకటరామిరెడ్డి, ప్రభాకర్, బీరప్ప, మునెప్ప పాల్గొన్నారు

## డ్రైనేజ్ సమస్య పరిష్కారం చర్యలు



**రామకుప్పం, డిసెంబర్ 20 ప్రభాతవార్త** స్థానిక తిమ్మసముద్రం కాలనీలో డ్రైనేజ్ కాలువల సమస్య పరిష్కారంకు తగు చర్యలు తీసుకుంటామని టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ పేర్కొన్నారు. గ్రామంలో నిర్మించిన భూగర్భ డ్రైనేజీలతో నీరు వెళ్లక నిల్వ ఉండడంతో ఆయన పరిశీలించారు. ఎంపిడిఓ లక్ష్మీకాంత్‌తో చర్చించి శాశ్వత పరిష్కారంకు చర్యలు తీసుకుంటామని ఆయనగ్రామస్తులకు తెలిపారు. కార్యక్రమంలో కడ సభ్యుడు రఘు, ఐటిడిపి అధ్యక్షుడు భాస్కర్, బాలాజీ పాల్గొన్నారు.

## ఎంపిడిఓచే ప్రత్యేక నైపుణ్య తరగతులు నిర్వహణ

**పెద్దపంజాణి, డిసెంబర్ 20 ప్రభాతవార్త** పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రభుత్వం వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్న విషయం విదితమే. శనివారం ఎంపిడిఓ బాలాజీ ఈ నైపుణ్య తరగతులను మండలంలోని రాయలపేట జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించారు. విద్యార్థులు అధ్యయనం, అభ్యసనం, క్రమశిక్షణ,చక్కటి ప్రణాళికతో మంచి ఫలితాలు సాధింవచ్చున్నారు. హెచ్ఎం, ఉపాధ్యాయులతో విద్యార్థుల ప్రగతి గురించి చర్చించి విద్యార్థులకు తగు సూచనలు ఇచ్చారు.

## చెత్తనుండి సంపద సృష్టిద్దాం : మున్సిపల్ కమీషనర్



**పలమనేరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** వృధాగా వున్న చెత్తనుండి సంపద సృష్టిద్దామని పలమనేరు మున్సిపల్ కమీషనర్ ఎంవి రమణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఇందుకు సంబంధించిన అవగాహన ర్యాలీని ఆయన జెండావూపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్ళలోనూ వీధులనుండి వచ్చే చెత్తను సద్వినియోగం చేసుకుంటే మున్సిపాల్టీకి సంపద చేకూరుతుందని తెలిపారు. గృహస్తులు తడిచెత్త పొడిచెత్త వేరు చేసి చెత్తబండ్లకు వేయాలని వేరు చేసిన చెత్తను గుంతల్లో వేసి మగ్గనిస్తే ఎరువుగా మారుతుందని ఈ ఎరువును పంటలకు వాడుకోవచ్చని సూచించారు. అలాగే జనవరి 1 నుండి ప్లాస్టిక్ నిషేదం ఖచ్చితంగా అమలు చేస్తామని వ్యాపారులు, ప్రజలు ఇందుకు సహకరించాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయం నుండి గంగమ్మగుడి వీధి, బజారువీధి, ఎద్దులసంతవీధి, ఎంబిటి రోడ్డు మీదుగా మున్సిపల్ కార్యాలయం చేరుకుంది. పలువురు కౌన్సిలర్లు, డ్వాక్రామహిళలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఓం శక్తి మాతగా గంటావూరు గంగమ్మతల్లి





**పలమనేరు. డిసెంబర్ 20, ప్రభాతవార్త:** పలమనేరు మున్సిపాల్టీ పరిధిలోని గంటావూరులో వెలసిన గంగమ్మను ఓంశక్తి మాతగా అలంకరించారు. శుక్రవారం రాత్రి పిల్లల నుండి పెద్దల వరకు సుమారు 200 మంది మహిళలు ఓం శక్తి మాలలు ధరించి అమ్మవారి అలంకారం చూడడానికి పోటెత్తారు. దీక్షల్లో ఉన్న మహిళలు 40 రోజుల పాటు భక్తి శ్రద్దలతో ఉపవాసాలతో దీక్షలు చేసి మేల్‌మరత్తూరులో ఓం శక్తిమాత ఆలయానికి వెళ్ళి ముడుపులు చెల్లించి దీక్షలు ఉపసంహరించుకుంటారు. ఇందుకు అయ్యే రవాణా, ఇతర ఖర్చులు ఆలయ కమిటీ భరిస్తుంది. ప్రతిరోజూ సాయంత్రం భజనలు, భక్తులకు అన్నదానం ఉంటుంది.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## జిల్లా స్థాయి త్రోబాల్ విజేత తవణంపల్లి

**తవణంపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** జిల్లా కేం ద్రం చిత్తూరులో శనివారం జరిగిన జిల్లా స్థాయి త్రోబాల్ పోటీల్లో తవణంపల్లి మండల ఉపాధ్యాయుల జట్టు విజేతగా నిలిచింది. సోమవారం చిత్తూరులో మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీల్లో తవణంపల్లి జట్టు పెనుమూరు జట్టుపై గెలిచి చిత్తూరు మండల ఉపాధ్యాయుల జట్టుపై సెమీఫైనల్‌లో గెలిచి విజేతగా నిలిచింది. ఈ పోటీల్లో పూతలపట్టు జట్టు రన్నర్‌గా నిలిచింది. జిల్లా స్థాయిలో గెలుపొందిన తవణంపల్లి ఉపాధ్యాయుల జట్టును ఎంఇఓ హేమలత అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తవణంపల్లిలో ఘనంగా పల్స్‌పోలియో అవగాహన ర్యాలీ

**తవణంపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** మండలంలో ఆదివారం జరుగనున్న పల్స్‌పోలియో కార్యక్రమంపై మండలంలోని తవణంపల్లి, అరగొండ గ్రామాల్లో పోలియో నిర్మూలనపై అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. మండల వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ కేశవ నారాయణ, డాక్టర్ మోహన్ వేలుల ఆధ్వర్యంలో మండలం కేంద్రం తవణంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైద్య సిబ్బంది, పాఠశాల విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి టి.పుత్తూరు రోడ్డులో మానవహారం నిర్వహించారు. ఈ సిహెచ్‌ఓ జ్ఞానశేఖర్, పిహెచ్‌ఎన్ జీవకళ, హెల్త్ సూపర్‌వైజర్లు రాజశేఖర్, గోపి, రెడ్డమ్మ, ఆరోగ్య కార్యకర్తలుసుబ్రమణ్యంరెడ్డి, శ్రీనివాసులతోపాటు ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తవణంపల్లిలో ఘనంగా స్వచ్ఛంధ్రా స్వచ్ఛ దివస్



**తవణంపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రం తవణంపల్లిలో శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛంధ్రా స్వచ్ఛ దివస్ కార్యక్రమంను నిర్వహించారు. ఎంపిడిఓ హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి, ఎంపిడిఓ హరిప్రసాద్‌రెడ్డి, డిప్యుటీ ఎంపిడిఓలు రాజశేఖర్, ప్రభుకిరణ్‌కుమార్‌లు, మండల టిడిపి అధ్యక్షులు వెంకటేశ్వరచౌదరి, క్లస్టర్ ఇన్‌ఛార్జీ మోహన్‌నాయుడు, కో-కన్వీనర్ ప్రవీణ్, నాయకులు సునీల్‌చౌదరి, దిలీప్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

– పల్స్ పోలియో ర్యాలీ ప్రారంభోత్సవంలో మేయర్ అముద



**చిత్తూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో 0-5 సంవత్సరాల వయస్సు పిల్లలందరికీ ఆదివారం జరిగే పోలియో చుక్కల కార్యక్రమంలో పోలియో చుక్కలు వేసి పోలియో నిర్మూలనకు అందరు సమిష్టిగా నడుం బిగించాలని మేయర్ అముద పిలుపునిచ్చారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి గాంధీ విగ్రహం వరకు జరిగిన పల్స్‌పోలియో అవగాహన ర్యాలీని శనివారం మేయర్ అముద చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ అముద మాట్లాడుతూ మన రాష్ట్రంలో పోలియో వ్యాధి ప్రస్తుతం జీరోగా వున్నప్పటికీ ప్రక్క రాష్ట్రాల్లో కొన్ని కేసులు కన్పిస్తుండటంతో సంవత్సరంలో ఒక రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యుటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, అడిషనల్ డిఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటప్రసాద్, ఎంహెచ్‌ఓ డాక్టర్ లోకేష్, డాక్టర్లు ప్రవీణ, గిరి, అనూష, ప్రోగ్రాంఅధికారులు, నర్సింగ్‌విద్యార్థినిలు, సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

– జిల్లా వినియోగదారుల కౌన్సిల్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ ఎస్ రామారావు



**చిత్తూరురూరల్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని జిల్లా వినియోగదారుల కౌన్సిల్ ఫెడరేషన్ జనరల్‌సెక్రటరీ ఎస్ రామారావు తెలిపారు. శనివారం పిఈఎస్ పబ్లిక్ స్కూల్ నందు జాతీయ వినియోగదారుల వారోత్సవాలు ఈనెల 18 నుంచి 24వ తేది వరకు జరుగుతున్న నేపథ్యంలో గోడపత్రికల ఆవిష్కరణ చేసారు. వినియోగదారుల పరిరక్షణ చట్టం 2019 చాలా విశిష్టమైనదని వస్తువుల్లో లోపం, అధిక ధర, తప్పుడు ప్రకటనలు వంటి వాటిపై ఫిర్యాదు చేయవచ్చునని, వినియోగదారులు నష్టపోకుండా అప్రమత్తంగా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణబాబు మాట్లాడుతూ వినియోగదారులు తాము తీసుకున్న వస్తువులు సేవా సంస్థల వల్ల నష్టం జరిగినప్పుడు అప్పటికప్పుడే ప్రశ్నించాలన్నారు. జిల్లా వినియోగదారుల సభ్యురాలు ఎస్ హనీషాబాయ్ మాట్లాడుతూ వినియోగదారుల ఫిర్యాదులను 90రోజులలో పరిష్కరిస్తామని, అలాగే కంపెనీలపైన చర్యలు తీసుకుంటామని, ఈ చట్టపరిధిలో వైద్యుల నిర్లక్ష్యం కూడా వస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అజయ్‌కుమార్, రాజేంద్ర, డిసిపియు యూనిట్ మురళీ, చైల్డ్ హెల్ప్ లైన్ రాజేంద్ర, రియల్ సంస్థ అనిషాబాయ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు రక్తపరీక్షలు



**చిత్తూరురూరల్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** శ్రీమతి ఎన్‌పి సావిత్రమ్మ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం వారం రోజుల పాటు నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపులో వాలంటీర్లకు రక్తపరీక్షలు నిర్వహించారు. శనివారం చిత్తూరు పట్టణం వళ్లియప్పనగర్ ప్రాథమిక పాఠశాల నందు కుక్కలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది వాలంటీర్లతో పాటు స్థానిక ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు, సూచనలు చేసారు. పొంచి వున్న ఆరోగ్య ప్రమాదాల నుంచి మనల్ని మనం దూరంగా వుంచుకోవడానికి ప్రతిరోజు వ్యాయామం, యోగా వంటి ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు డా. షమ్సుఅక్తర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం లత, సావిత్రమ్మకళాశాల గ్రంథాలయాధికారి కుమారి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పికొత్తకోట బాలుర హాస్టల్లో ముస్తాబు కార్యక్రమం



**పూతలపట్టు, డిసెంబర్ 20,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు పి కొత్తకోట బాలుర హాస్టల్లో విద్యార్థులకు ముస్తాబు కార్యక్రమం సాంఘిక సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ విక్రమ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో చాలా చక్కగా హాస్టల్ సంక్షేమ అధికారి జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత మన ఆరోగ్యానికి ఎంతో అవసరం ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి ప్రతి పాఠశాలలో హాస్టల్లో చదివే విద్యార్థులకు చేతులు కడుక్కోవడంతో పాటు గోర్లు కత్తిరించుకోవడం, తలకు నూనె పట్టించడం, బట్టలు చక్కగా శుభ్రపరచుకోవడం తోపాటు ఆహారం తీసుకునే ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని ప్రతిరోజు మంచి అలవాట్లు పాటించి అందంగా ఆరోగ్యంగా ఉండే విధంగా విద్యార్థులకు హాస్టల్ సంక్షేమ అధికారి, సిబ్బంది చక్కగా వివరించారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**పూతలపట్టు, డిసెంబర్ 20, ప్రభాతవార్త** పూతలపట్టు పోలీసు సిబ్బంది స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూతలపట్టు సీఐ గోపి, వారి సిబ్బంది పూతలపట్టు టౌన్ సచివాలయం పరిధిలో వీధుల యందు చెత్తను ఊడవడం జరిగింది. పూతలపట్టు ప్రజలకు తడి చెత్త మరియు పొడి చెత్తను ఎలా వేరు చేయాలి, పరిసరాలను ఏ విధంగా శుభ్రపరుచుకోవాలి చెత్తను ఎలా డంప్ చేయాలి అని ప్రజలకు అవగాహన కల్పించారు.

## పోలీయో ఆదివారాన్ని సద్వినియోగం చేసుకోండి

వైద్యాధికారి గురు ప్రకాష్

గంగాధర నెల్లూరు డిసెంబరు 20 ప్రభాతవార్త:

ఈ నెల 21 ఆదివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహించనున్న పోలీయో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ప్రభుత్వ వైద్య అధికారి గురుప్రకాష్ అన్నారు.పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లల్ని పోలీయో కేంద్రాలకు తీసుకువచ్చి తప్పకుండా పోలీయో చుక్కలు వేయించుకోవాలని పిలుపునిచ్చారు అలాగే అనివార్య కారణాలతో అదివారం పోలీయో వేయించుకోలేని పిల్లలకు మా సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పోలీయో చుక్కలు వేస్తారని దీనికి కుటుంబీకులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కృష్ణయ్య తదితరులుపాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల పరిశీలన



**పెద్దప ంజాణి, డిసెంబర్ 20 ప్రభాతవార్త** మండలంలోని బసవరాజు కండ్రిగ గ్రామంలో శనివారం ఉపాధిహామీ పనులను సర్పంచ్ రమేష్‌బాబు పరిశీలించారు. ఈసందర్భంగా ఉపాధి కూలీలకు సకాలంలో బిల్లులు అందేలా చూడాలని ఎఫ్ఎ భార్గవికి సూచించారు. అలాగే కూలీలకు విస్తృతంగా పనులు కల్పించేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలన్నారు. కూలీలు ఏదేని సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఆయన కోరారు.

## కన్నప్ప కంటి ఆసుపత్రిచే ఉచిత శిబిరం



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 20 ప్రభాతవార్త**శ్రీకాళహస్తిలోని శ్రీ శుకబ్రహ్మాశ్రమం సారధ్యంలో నిర్వహిస్తున్న భక్తకన్నప్ప కంటి ఆసుపత్రిచే శనివారం పట్టణ నడిబొడ్డులోని కొత్తపేటలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. నిరుపేదలు నివాసముంటున్న గాండ్ల వీధిలోని శ్రీరామమందిరంలో ఏర్పాటు చేసిన కంటి శిబిరానికి ప్రజల నుంచి స్పందన వచ్చింది. 80 మంది కంటి వైద్యపరీక్షలు జరిపించుకోగా పది మందికి కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. వచ్చిన వారికి అందరికి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాల్లో ఆసుపత్రికి చెందిన టి.జయచంద్రప్ప, ఎం.భవాని, ఎస్ ఎస్ ఎఫ్ కార్యకర్తలు వరలక్ష్మి, గంగరాజు, వైశాలి, మునికుమారి,లు పాల్గొని విజయవంతం చేసారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ ఆశ్రమ వ్యవస్థాపకులు మహోన్నతాశయంతో ఇక్కడ కంటి ఆసుపత్రిని ఏర్పాటు చేసారు. ఈ ఆసుపత్రి నేడు వేలాది మందికి కంటి చూపు అందించిందన్నారు. ప్రస్తుతం ఆసుపత్రి సేవలను మారుమూల గ్రామాలకు అందించుటకు ప్రణాళికలతో చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## సిద్ధార్థ పాఠశాలలో గ్రీన్ కలర్ డే



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 20 ప్రభాతవార్త** పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీరు మీడియం పాఠశాలలో శనివారం గ్రీన్ కలర్స్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అధ్యాపకులు ఆకుపచ్చని రంగుకు మిగిలిన రంగులతో పోల్చినపుడు ఆ రంగుకు గల విశిష్టతను తెలియజేస్తూ, ఆ రంగు కళ్ళ మీద చూపే ప్రభావాన్ని చిన్నారులకు వివరించారు. ఆకుపచ్చని కూరల్లో ఉన్న విటమిన్లులకు సంబంధించి వివరించారు. ఆరోగ్యానికి అందించే పోషక పదార్ధాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రధానోపాధ్యాయులుఅరుణ, శారద, నిర్మల, సింధూ, ప్రసన్న, బాలకృష్ణ, గుణసిబ్బందిస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండవ ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ప్రారంభించిన గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్



**శ్రీకాళహస్తి డిసెంబర్ 20 ప్రభాతవార్త** రెండవ వరల్డ్ మెడిటేషన్ డే ని యునైటెడ్ నేషన్స్ ప్రధాన కార్యాలయంలో ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ ప్రారంభించారు. ఈ సాధనకు సంబంధించి శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో యోగ సాధకురాలు ప్రశాంతి మాట్లాడుతూ ప్రపంచ శాంతి, ఐక్యత కోసం ధ్యానం అనివార్యమని పేర్కొన్నారు. ఈ భూమి మీద ఉండే ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని ధ్యానం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఈ మేరకు శ్రీకాళహస్తిలోని బాబు అగ్రహారం స్కూల్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకురాలు క్రాంతి స్కూలు విద్యార్థులు ఉపాధ్యాయులు చేత ధ్యానం చేయించారు. ఆదివారం రాత్రి 8:30 గంటలకు ప్రపంచ శాంతి కోసం గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ యునైటెడ్ నేషన్స్ నుంచి ప్రపంచంలోని కోట్ల మంది చేత ఆన్లైన్లో ధ్యానం చేయించనున్నారని వివరించారు. విద్యార్థులు సాధన చేస్తే చదువ్లో ఏకాగ్రతతో పాటు సత్ఫలితాలు సాధిస్తారని వివరించారు.

## వీధిలైట్లు ఏర్పాటు..

**తొట్టంబేడు డిసెంబర్ 20 ప్రభాతవార్త** తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు పంచాయతీ పరిధిలోని సచివాలయం 1,2 లోని పరిధిలోగల బంగారమ్మ కాలనీ, సాయి నగర్, ఎల్ఐసి కాలనీ, ఈదులు గుంట, శ్రీరామ్ నగర్, చిలక వారి కండ్రిగ, రామచంద్రపురం ప్రాంతాల్లో తొట్టంబేడు మండలం అధ్యక్షులు రావెళ్ల మునిరాజు నాయుడు, మండల ఎంపీడీవో సురేంద్రనాథ్ సూచనల మేర కు విద్యుత్ లైట్లను పంచాయతీ కార్యదర్శి హరిప్రియ సర్పంచ్ సుబ్బయ్య ఆధ్వర్యంలో శనివారంఏర్పాటు చేశారు. ఈ వీధిలైట్లు ఏర్పాటు చేయడంలో తొట్టంబేడు సింగిల్ విండో చైర్మన్ భీమాల భాస్కర్ ముదిరాజ్, తొట్టంబేడు మండల టిడిపి కార్యదర్శి మనీ ముదిరాజ్ లు ఉన్నారు.

## విఆర్ఓలు సచివాలయంలో అందుబాటులో ఉండాలి

**తొట్టంబేడు, డిసెంబర్ 20 ప్రభాతవార్త**తొట్టంబేడు మండలంలోని సచివాలయం లో పని చేసే సిబ్బందికి సహాయకులుగా విఆర్ఓలు అందుబాటులో ఉండాలని తహశీల్దార్ భారతి సూచించారు. శనివారం ఆమె మాట్లాడుతూ విఆర్ ఓల వ్యవస్థను ప్రజలకు అందుబాటులో ఉండేందుకు సమస్యను సత్వరంగా పరిష్కరిం చుటకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజలు మండల కేంద్రంలోని కార్యాలయానికి రావాలంటే ఇబ్బంది ఉంటుందన్నారు. ఒక్క సోమవారం మాత్రం విఆర్ఓలు రెవెన్యూ కార్యాలయంలో ఉంటారని మిగిలిన ఐదు రోజులు ఆయా సచివాలయ పరిధిలోనే అందుబాటులో ఉంటూ ప్రజల దరఖాస్తులను స్వీకరిస్తారన్నారు.



## పంచాయతీలకు సొంత నిధులు సాధించుకోవాలి!

**తొట్టంబేడు, డిసెంబర్ 20 ప్రభాతవార్త**పంచాయతీలకు సొంత నిధులు ఎలా సాధించుకోవాలనే అంశంపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాలను ఎంపిడిఓ సురేంద్రనాథ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,, విఆర్ఓలుసర్వేయర్లకు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ నేడు పంచాయతీల పరిధిల్లో పరిశ్రమలు ఇతోధికంగా వస్తున్నాయని వాటి ద్వారా నిధులు సమకూర్చుకోవాల్సి ఉందన్నారు. నేడు ప్రభుత్వం ఈ గవర్నెన్ ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓతో పాటుడెప్యూటీ ఎంపిడిఓలు గిరిధర్, భార్గవ్, ఎఓ రవి, ఎంఒటి వినోద్, వంశిలు పాల్గొన్నారు.

## కౌంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇఓ



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో త్వరలో ప్రారంభించనున్న ఒకే చోట కౌంటర్లను శనివారం ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆలయానికి ముందు ఒకటవ, రెండవ గోపురాల మధ్య రూ.1.4 కోట్లతో ఏర్పాటు చేస్తున్న 8 కౌంటర్లను, క్యూలైన్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. అంతేకాక ఇక్కడ వివిధ కౌంటర్లతోపాటు భక్తుల భద్రతకు సంబంధించిన పలు కౌంటర్లను మరో రూ.కోటితో ఏర్పాటుకు ఇటీవల జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానించారు. అయితే మహాశివరాత్రి నాటికి అన్ని సేవల టిక్కెట్లు జారి కౌంటర్లను పూర్తి చేయాలని శనివారం ఇఓ కంట్రాక్టర్లను ఆదేశించారు. జాప్యం హెచ్చరించారు. మహాశివరాత్రి లోపల అన్ని సేవలు ఆన్‌లైన్లో నిర్వహిస్తారని ఇఓ బాపిరెడ్డి వివరించారు.

## బోధనోపకరణాలు విరివిగా ఉపయోగించండి..



**తొట్టంబేడు డిసెంబర్ 20 ప్రభాతవార్త** బోధనోపకరణాలు విరివిగా ఉపయోగిం చాలని గుండెలిగుంట ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా శనివారం క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం గుండేలుగుంట లో నిర్వహించిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం మూడవ సెషన్ లోని బోధన అభ్యసన సామాగ్రి తయారీ సెషన్ నందు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఉపయుక్త కరమైన బోధనోపకరణలు, వివిధ టిఎల్ఎం వర్కింగ్ మోడల్ లు తయారు చేయించారు. తరువాత తరగతి గదిలో పిల్లలకు ఉపయుక్తకరమైన టిఎల్ఎం విరివిగా ఉపయోగించాలని కోరారు.

## ఒక్కరోజు శిక్షణ తరగతులు

**తొట్టంబేడు ఫిబ్రవరి 20 ప్రభాత వార్త** తొట్టంబేడు మండలంలో పనిచేస్తున్న వీఆర్వోలు సర్వేయర్లను శనివారం మండల కార్యాలయం సమావేశ హాలులో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్టు ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ నందు సొంత నిధులను ఎలా సమకూర్చుకోవాలో ఈగవర్నెన్స్ పై తొట్టంబేడు మండలం నందు పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, విఆర్ఓ , సర్వేయర్లకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం అవలంబించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్ , డిప్యూటీ ఎంపీడీవోలులు గిరిధర్, భార్గవ్ , ఏవో రవి, ఎంఒటిలు వినోద్, వంశీ,హరి ,సర్వేయర్లు షేక్.ఆరిఫ్, వీఆర్వోలు దినేష్ లు పాల్గొన్నారు.

## హాస్టల్ ముస్తాబును పరిశీలించిన జిల్లా అధికారులు

**ఏర్పేడు, డిసెంబర్ 20 ప్రభాతవార్త**ఏర్పేడు మండల కేంద్రంలోని బిసి హాస్టల్‌ను శనివారం జిల్లా బిసి సంక్షేమ,సాధికారతా అధికారి యం.భరత్‌కుమార్‌రెడ్డి, తిరుపతి సహాయ బిసి సంక్షేమ అధికారి జ్యోత్స్నలు ఆకస్మికంగా తనిఖీ చేసారు. మూడవ శనివారం ముస్తాబు కార్యక్రమాలను పని తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. విద్యార్థుల వ్యక్తిగత,పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల జాగ్రత్త లను వివరించారు. అధికారులు ఆరోగ్యంకు సంబంధించి పరిశీలిం చి విద్యార్థులకు పలు సూచనలు చేసారు. హాస్టలన వెల్ఫేర్ ఆఫీసర్ పల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అపవిత్రం చేసిన వైసిపి నేతపై చర్యలు తీసుకోండి

**తిరుపతి,డిసెంబర్ 20ప్రభాతవార్త:** టిటిడి శ్రీదేవికాంప్లెక్స్ వద్ద మద్యంసేవించి మత్తులో తుళ్ళిన వైసిపి నేత పసుపులేటి సురేశ్‌పై చర్యలు తీసుకోవాలని జనసేనపార్టీ ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ టిటిడి సివిఎస్ఓ మురళీకృష్ణకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన అనుచరులతో కలసి సివిఎస్ఓను కలసి ఫిర్యాదు చేశారు. శ్రీదేవికాంప్లెక్స్‌లో అపవిత్రం చేసి రాత్రివేళ వైసిపి నేత పసుపులేటి సురేశ్ మద్యం సేవించి తుళ్ళిపడటం దారుణమన్నారు. ఇందుకు సంబంధించి వీడియోక్లిప్పింగ్‌లను అందజేశారు. ఫిర్యాదు చేశామని ,చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

## పర్యావరణంతో ఉపాధి అవకాశాలు

పుత్తూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త : చెత్తా, చెదారాలను సేంద్రియ ఎరువులుగా, ప్లాస్టిక్‌ను పునర్వినియోగ వస్తువులుగా మారుస్తూ ఆదాయ వనరులుగా మలుచుకోవాలని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని కాలేజీలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెత్త, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను తొలగించి రాష్ట్రాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మన్యం నరసింహులు, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ సి.వెంకటకృష్ణయ్య, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ కె.శ్రీనివాసులు, ఐక్యుఎసి సమన్వయకర్త డాక్టర్ పి.సృజన రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ షర్మిల, అధ్యాపకులు డాక్టర్ హరిబాబు, డాక్టర్ జై.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలతో వ్యయ నియంత్రణ



**చంద్రగిరి, డిశంబర్ 20 ప్రభాతవార్త:** భూసార పరీక్షలు నిర్వహించడం ద్వారా ముందస్తు జాగ్రత్తలు పాటించి వ్యయాన్ని నియంత్రించవచ్చని డిఆర్‌సి వేణు గోపాల్ రావు అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో శనివారం భూసార పరీక్షల ఫలితాలపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు నిర్వహించి ఎరువులు వినియోగించడం వలన ఆహార భద్రతను కలిగిస్తాయన్నారు. భూసార పరీక్షల ద్వారానే ఎరువులను వినియోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓలు జి.శ్రీనివాసులు, సి.విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**చంద్రగిరి, డిసెంబర్ 20 ప్రభాత వార్త** మండల పరిధిలోని పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి చంద్రగిరి - అగరాల మధ్యన శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గుర్తు తెలియని వ్యక్తి (40 ఏళ్ళు) మృతి చెందాడు. మృతుడు తెలుపు రంగుపై బ్లూ లైన్స్ టీషర్టు, సిమెంట్ రంగు ప్యాంట్ ధరించి వున్నాడు. అయితే మృతుడికి స ంబంధించిన ఎటువంటి గుర్తింపు కార్డులు లేకపోవడంతో ఎస్ ప్రవల్లిక శవపంచనామా జరిపించి, పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పరిసరాల పరిశుభ్రతతో పరిపూర్ణ ఆరోగ్యం



**చంద్రగిరి, డిసెంబర్ 20 ప్రభాత వార్త** పరసరాల పరిశుభ్రతతోనే పరిపూర్ణ ఆరోగ్యం సిద్ధించగలదని తొండవాడ టిడిపి సీనియర్ నాయకుడు పులికంటి మోహన్ రెడ్డి అన్నారు. తొండవాడ జడ్పీ హైస్కూల్లో శనివారం స్వచ్ఛభారత్ – స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన కూటమి నాయకులు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి, జనసేన తపసి మురళి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, ఎస్ఎంసి చైర్మన్ అయ్యప్ప, పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఏఎన్ఎం లక్ష్మీ, శంకర్ యాదవ్, వావులూరి రాఘవేంద్ర, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం



**చంద్రగిరి, డిశంబర్ 20 ప్రభాతవార్త:** స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాల్లో శనివారం ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి అధ్యక్ష తన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు విభాగాల వారీగా తాము సాధించిన పురోగతిని వినిపించారు. ప్రజా ప్రతినిధులు తమ గ్రామాలలో తలెత్తుతున్న సమస్యలను సభకు వినిపించి పరిష్కరించాలని కోరారు. ప్రజల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమల నివారణ, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని ఎంపిపి అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్ గౌస్‌భాషా, మండల కోఆప్షన్ సభ్యుడు ఔరంగజేబు, ఎంపిటి బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, మాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మర్షి గురూజీ ఆశ్రమంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



**రామచంద్రాపురం, డిశంబర్ 20 ప్రభాతవార్త:** సి.రామాపురం సమీపంలోని శ్రీసిద్దేశ్వర గురువానంద గురూజీ ఆశ్రమాన్ని శనివారం వైఎస్ఆర్‌సిపి ఉమ్మడి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సందరించారు. ఆశ్రమంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు జరిపించారు. శయన మందిరాన్ని దర్శించుకున్నారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతి గురువానంద గురూజీ వారిని కలసి ఆశీస్సులు పొందారు. వైసిపి నాయకులు భానుకుమార్ రెడ్డి, పుష్పకాంత్ రెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు, పాల్గొన్నారు.

## బ్రహ్మర్షి ఆశ్రమంలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్



**రామచంద్రాపురం, డిశంబర్ 20 ప్రభాతవార్త:** సి.రామాపురం సమీపంలోని శ్రీబ్రహ్మర్షి గురూజీ ఆశ్రమాన్ని హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ రుత్వికులు ఆయనకు సాదర స్వాగతం పలికి గురూజీ దర్శన భాగ్యం కల్పించారు. ఆశ్రమంలో జరుగుతున్న అష్టలక్ష్మి మహాయగ్నం పూజలో పాల్గొన్నారు. ఆశ్రమ ప్రాంగణంలో వెలసియున్న శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు జరిపించారు.

## కన్నుల పండుగ అమర రాజా ఫౌండేషన్ డే...



**రేణిగుంట డిసెంబర్ 20 ప్రభాతవార్త.** రేణిగుంట మండలం కరకంబాడి అమర్ రాజ గ్రూప్ 40వ ఫౌండేషన్ డే శనివారం కంపెనీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. 1985 వ సంవత్సరం పవర్ సిస్టం గా ప్రారంభమైన అమర్ రాజా ప్రస్తుతం ఆరు కంపెనీలు 17 వ్యాపార విభాగాలుగా 21 వేల మందికి ఉద్యోగాలు దేశీయంగాను, అంతర్జాతీయంగానూ ఇవ్వగలిగే స్థాయికి ఎదగడం శుభపరిణామమని సంస్థ ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమర రాజ సంస్థలు అమర్ రాజా బెటర్ వే అవార్డులు ప్రకటించింది. ఎంపికైన ముగ్గురు గ్రామీణ వ్యాపార సంస్థలకు 3 లక్షల నగదు తో పాటు బహుమతులు అందజేశారు. అమర్ రాజా విజయం వెనక కార్మికులు, ఉద్యోగుల శ్రమ ఉందని చైర్మన్ గల్లా జయదేవ్ అన్నారు. కార్యక్రమంలో అమర రాజ సంస్థల చైర్మన్ గల్లా జయదేవ్, ఫౌండర్ చైర్మన్ డాక్టర్ రామ చంద్ర నాయుడు గల్లా, మాజీ మంత్రి గల్లా అరుణ్ కుమారి, అమర ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ రమాదేవి గౌరనేని, కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు హర్షవర్ధన్ గౌరినేని, విక్రమాదిత్య గౌరినేని, ఆపరేషన్ హెడ్ నరసింహులునాయుడు, పలువురుఅధికారులు, ఉద్యోగులు, కార్మికులుసమీప గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## గణాంక శాస్త్రవేత్తల నేతృత్వంలో అధునాతన పద్ధతులపై అవగాహన



**తిరుపతి యూనివర్సిటీ, డిసెంబర్ 20 ప్రభాతవార్త** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతిలోని గణాంక శాస్త్ర విభాగం (ఆధ్వర్యంలో 20 డిసెంబర్ 2025న సౌజన్యంతో "ఇన్‌స్పైరింగ్ మైండ్స్: మహిళా గణాంక శాస్త్రవేత్తల నేతృత్వంలో ఒక సదస్సు" ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రార్థనా గీతంతో ప్రారంభమైంది. ఈ వేదికపై స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ టి. సుధా, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ మరియు కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సి. వాణి , మరియు గణాంక శాస్త్ర విభాగం హెడ్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఎం. శివ పార్వతి సమక్షంలో కార్యక్రమం ప్రారంభమైంది. దక్షిణాఫ్రికాలోని యూనివర్సిటీ ఆఫ్ జూలుల్యాండ్ నుండి ప్రొఫెసర్ శ్యామల కృష్ణనాయర్ మరియు డాక్టర్ అనిల్ కుమార్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.

## పంచాయతీల ఆర్థిక పరిస్థితిపై ప్రజలను భాగస్వామ్యం చేయాలి - ఎంపీడీవో

**సత్యవేడు, డిసెంబరు 20 ప్రభాతవార్త:** పంచాయతీల ఆర్థిక పరిస్థితి మెరుగుకోసం సంపద సృష్టిలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఆర్థిక వనరుల పెంపు, స్వామిత్వ సర్వేపై పంచాయతీ సెక్రటరీలకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీల ఆర్థిక పరిస్థితి పెంచుకోవడానికి సరైన ఆర్థిక ప్రణాళిక అవసరమన్నారు. మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు, సత్యవేడు పంచాయతీ సెక్రటరీ ముని రవికుమార్, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## ప్రసన్న వెంకటేశ్వరునికి ఘనంగా గ్రామోత్సవం



**వడమాలపేట, డిసెంబరు 20 ప్రభాతవార్త:** అప్పలాయగుంటలో అభయహస్తంతో వెలసిన ప్రసన్న వెంకటేశ్వరస్వామివారికి శనివారం ఊంజల్‌సేవ, గ్రామోత్సవం ఘనంగా జరిగింది. వేకువ జామునస్వామివారిని మేల్కొలిపి అర్చకులు ధనుర్మాసం సందర్భంగా తిరుప్పావై పఠనం నిర్వహించారు. శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సాయం త్రం ఉభయదేవేరులతో పాటు స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊయలలో కొలువుదీర్చిగా స్వామివారు గంటపాటు సిద్విలాసంగా ఊయలలుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అధికారి వేణుగోపాల్, అర్చకులు తిప్పయాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ, అర్చకులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ని కలసిన ఎంపీపీ

**విజయపురం, డిసెంబరు 20 ప్రభాతవార్త:** విజయపురం ఎంపీపీగా ఎన్నికైన లక్ష్మిపతిరాజు నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ని మొట్ట మొదటి సారిగా శనివారం సాయంత్రం తిరుపతిలో ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువ కప్పి సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో ఎంపీపీ లక్ష్మిపతిరాజుకు ఎమ్మెల్యే శాలువ కప్పి అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్‌రాజు, కోసలనగరం సింగిల్‌విండో అధ్యక్షుడు బాబుయాదవ్, పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం రాజు, టీడీపీ నాయకులు లోకేష్‌రాజు, గుణ భూషణమ్మ, దశరథరాజు, ముని భాస్కర్‌రాజు, గజేంద్ర నాయుడు, రవిచంద్రరెడ్డి, నారాయణ రాజు, చంద్రశేఖర్ రాజు, బాలాజీ నాయుడు, హరికృష్ణ, జీవరత్నంనాయుడు, బాబు, లక్ష్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధ్యానం ప్రాణాయామాలతో ఒత్తిడి నియంత్రణ

పాకాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త ధ్యానం, ప్రాణాయామం, యోగాలను నిత్యం ఆచరించడం ద్వారా ఒత్తిడిని నియంత్రించుకోవచ్చని పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్ వి రమేష్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కళాశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాలలో మూడు రోజుల పాటు విద్యార్థులకు ధ్యానం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్ డాక్టర్ మోహన్ బెహరా ధ్యానం చేసే పద్ధతులు ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మాసిలామణి, అధ్యాపకులు ఈశ్వర్ బాబు, రేఖ, మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## వైద్య విద్య సంచాలకులను కలిసిన మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్



**తిరుపతి హెల్త్, డిసెంబర్ 20, ప్రభాతవార్త** ఎస్వి వైద్య కళాశాలకు విచ్చేసిన రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్ జి.రఘునందన్‌ను ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కలిసి వినతి పత్రం అందజేసారు. వైద్య విద్యా సంచాలకులు మాట్లాడుతూ జాయింట్ మీటింగ్‌లో చర్చించిన సమస్యలు ఇంకను పరిష్కారం కాని వాటి కొరకు పరిష్కారానికి మరొకసారి గుర్తు చేయాలని కోరారు. జనవరి 2026, మొదటి వారంలో కలసి చర్చించి పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర వైద్య విద్యా సంచాలకులు డాక్టర్ జి.రఘునందన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏటుకూరి గిరిబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఎమ్. బాలరాజు నాయుడు, ఏపీ ఎన్ జీవో జిల్లా అధ్యక్షుడు సిరిమామిళ్ల సురేష్ బాబు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీర కిరణ్, కేసి సుబ్రహ్మణ్యం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్, గ్రీన్ ఎనర్జీ పై అవగాహన

**తిరుపతి హెల్త్, డిసెంబర్ 20, ప్రభాతవార్త** స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్ గ్రీన్ ఎనర్జీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన అదనపు వైద్య విద్య సంచాలకులు ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు శనివారం నిర్వహించారు. రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు ఆదేశాల మేరకు వైద్య కళాశాలలో ప్రభుత్వ ఆసుపత్రులందు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థుల చేత, వైద్య సిబ్బంది చేత, కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి స్వచ్ దివస్ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు డాక్టర్ సత్య నారాయణ మూర్తి డాక్టర్ సునీత సిరిగిరి, సామాజిక శాస్త్ర విభాగ వైద్యులు, పిజి, యుజి, వైద్య విద్యార్థులు , వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, మరియు ఎస్వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

## యస్వీయూ లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**తిరుపతి విద్య,డిసెంబర్ 20 ప్రభాతవార్త** యస్వీయూ లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శని వారం ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తో కలిసి పరిపాలన భవనంలో ప్లాస్టిక్ రహిత క్యాంపస్ ను నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి యస్వీయూ వైస్‌ఛాన్సలర్ ఆచార్య టాటా నరసింగరావు, రోజు వారీ జీవితంలో సాధారణంగా ఉపయోగించే వివిధ రకాల ప్లాస్టిక్‌ల గురించి వివరించారు. వీటిలో క్యారీ బ్యాగులు, డిస్పోజబుల్ కప్పులు, ప్లేట్లు, ప్లాస్టిక్ బాటిళ్లు, వంటి సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌లు ఉన్నా యని, ఈ పదార్థాలు ఎక్కువగా జీవఅధోకరణం చెందనివని, వందల సంవత్సరాలుగా వాతావరణంలో ఉంటూ తీవ్రమైన పర్యావరణ నష్టాన్ని కలిగిసాయని వివరించారు. రెక్టర్ ఆచార్య సిహెచ్. అప్పారావు సమావేశంలో ప్రసంగిస్తూ పర్యావరణ పరిరక్షణకు సమిష్టి బాధ్యతని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం. భూపతి నాయుడు మాట్లాడుతూ, ప్లాస్టిక్ రహిత క్యాంపస్‌ను సాధించడంలో క్రమశిక్షణ, సమన్వయంతో కూడిన భాగస్వామ్యం ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య టి. దామోదరం నిర్వహించారు. వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్‌లు, అధ్యాపకులు, పరిశోధకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు,

## భాష్యం ఒలింపస్ ఇంట్రా బ్రాంచ్ స్పోర్ట్స్ మీట్ విజయవంతం



**తిరుపతి విద్య, డిసెంబర్ 20 ప్రభాత వార్త** స్థానిక న్యూ బాలాజీ కాలనీలోని భాష్యం జెడ్ సి ఓ క్యాంపస్ తుమ్మలగుంట లోని కెవిఎస్ స్పోర్ట్స్ పార్క్‌లో శనివారం భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఒలింపస్ ఇంట్రా బ్రాంచ్ స్పోర్ట్స్ మీట్‌ను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమం భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ మార్గదర్శకత్వంలో తిరుపతి నగరంలోని నాలుగు భాష్యం బ్రాంచ్ల మధ్య నిర్వహించ బడింది. పోటీలలో బాలికల విభాగంలో ఖోఖో, చెస్, క్యారమ్స్, టెన్నికాయిట్ క్రీడలు నిర్వహించగా, బాలుర విభాము విభాగంలో సీనియర్, జూనియర్ క్రికెట్ మ్యాచ్లు నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ ఇనచార్జ్ లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు శారీరకంగా దృఢంగా ఎదగాలనే లక్ష్యంతో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. విజయం సాధించిన టీమ్ లు ఈ నెల 24,28 తేదీలలో జరగనున్న జోనల్ స్థాయి పోటీలలో పాల్గొంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తిరుపతిలోని భాష్యం విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## క్రైస్తవులందరికీ ప్రేమను పంచాలి



**తిరుపతి విద్య, డిసెంబర్ 20 ప్రభాతవార్త** సీయోను ప్రార్థన మందిరంలో నిస్సి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పాస్టర్ గొర్లె టైటాస్ అధ్యక్షతన క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకలుగా డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ విచ్చేసి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఏ మనిషికైనా ఈ లోకజ్ఞానం వ్యర్థమని దేవుని జ్ఞానమే నిజమైన జ్ఞానమని అటువంటి వారికే దైవ గ్రంథం లోని మర్మాలు అర్థమవుతాయని ,ఆ విధంగా నడుచుకున్న వారికే అత్యున్నత స్థానాన్ని దేవుడు అనుగ్రహించి ఆయన చేతులతో, ఆయన పనికి వాడబడుతారని అన్నారు. ఏసుప్రభు ప్రతి ఒక్కరికి ఆయన ప్రేమని పంచాడని అదేవిధంగా క్రైస్తవులందరూ ప్రతి ఒక్కరికి అటువంటి ప్రేమని ఇతరులకు పంచాలని అన్నారు. ముఖ్య అతిథి టీవీఎస్ బ్యాంకు వైస్ ప్రెసిడెంట్ మధు ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రి వారి పిల్లల్ని ప్రేమగా పెంచాలని ప్రేమగానే వారికి విద్యాబుద్ధులు క్రమశిక్షణ నేర్పించాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి దైవ సేవకులకు నూతన బట్టలు అందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్ లాజరస్, పాస్టర్ దావీదు, పాస్టర్ దేనియల్ పాల్, పాస్టర్ దేవకుమార్ ,కరుణాకర్ రచన దంపతులు, గ్రేస్ టైటస్, పాస్ట, సంఘ పెద్దలు, యూత్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి: వాసిరెడ్డి అమర్నాథ్ రెడ్డి

**తిరుపతి విద్య, డిసెంబర్ 20 ప్రభాత వార్త** విద్యాభ్యాసంలో ఉన్న విద్యార్థులు అనవసరంగా సెల్‌ఫోన్ల వినియోగానికి దూరంగా ఉండాలని, అవసరమైన సందర్భాల్లో మాత్రమే సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని స్లేట్ స్కూల్ చైర్మన్ వాసిరెడ్డి అమర్నాథ్ రెడ్డి సూచిం చారు. శనివారం స్థానిక మహతి కళాక్షేత్రంలో చందమామ ఎదగాలి ప్రతి స్లేట్ కుటుంబం శుక్ల పక్ష చంద్రుళ్ళా అనే ప్రధానాంశంతో స్లేట్ స్కూల్ పదవ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకకు ప్రిన్సిపాల్స్ ఉషా రాణి, ఫైజల్, వంశీకృష్ణ హాజరై విద్యార్థులకు ప్రోత్సాహాన్నిచ్చారు.

## సంస్కృత వర్శిటీలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం



**తిరుపతి విద్య, డిసెంబర్ 20 ప్రభాత వార్త** జాతీయ సంస్కృత వర్సిటీ లో మాలవ్య మిషన్ ఉపాధ్యాయ శిక్షణా కేంద్రం డిసెంబర్ 15 నుండి డిసెంబర్ 20 వరకు విద్యా పరిశోధనపై ఎస్.పి.ఎస్.ఎస్ తో ఆరు రోజుల ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించింది. డైరెక్టర్ ప్రొ.ఎస్. మురళీధర రావు, అదనపు డైరెక్టర్ డా.ఎ. చారుకేష్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. వివిధ ప్రాంతాల నుండి మొత్తం 45 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పరిశోధనా పండితులు చురుకుగా పాల్గొన్నారు. ప్రముఖ రిసోర్స్ పర్సన్లు కంప్యూటర్ ప్రయోగశాలలో ఆచరణాత్మక సెషన్లతో పాటు ప్రభావవంతమైన పి.పి.టి ఆధారిత ఉపన్యాసాలను అందించారు. ఈ వారం రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం శనివారం తో ముగియడం జరిగింది.

## ఎస్పీ డబ్ల్యూ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం




**తిరుపతి విద్య, డిసెంబర్ 20 ప్రభాత వార్త** శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ,పీజీ కళాశాలలో శనివారం మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం వేడుకగా జరిగింది. ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. తిరుమల నారాయణమ్మ పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని స్వయం ప్రతిపాదికతను సాధించాలన్నారు. వ్యర్థాల సేకరణ, తిరిగి వినియోగించడం వంటి అంశాలపై అవగాహన పొందాలన్నారు. ఎన్.ఎస్.ఎస్. అధికారిణి డాక్టర్ .దివ్యవాణి మాట్లాడుతూ కొత్త కొత్త ఆలోచనలతో ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని సంరక్షించాలని అన్నారు. తదుపరి విద్యార్థినులు స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చేసి, కళాశాలలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు , విద్యార్థినులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో క్యాంప్‌ను విజయవంతం చేద్దాం..!



**చంద్రగిరి, డిసెంబర్ 20 ప్రభాత వార్త** చిన్నారులు పోలియో బారిన పడకుండా చేయడం కోసం ప్రతి ఒక్కరూ చిన్నారులకు పోలియో చుక్కలు సహకరించాలని మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ ప్రియాంక, డాక్టర్ కుసుమ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం వేదికపై ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, మార్కెట్ యార్డు చేర్మన్ గౌస్‌భాషా, మండల కోఅప్షన్ సభ్యుడు ఔరంగజేబు చేతులమీదుగా పోలియో దినం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ ఆసుపత్రులలో, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో 5 ఏళ్ళ వయస్సు లోపు కలిగిన వారందరికీ పోలియో చుక్కలు వేయబడతాయన్నారు.

# అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి



దక్కిలి,డిసెంబరు 20 ప్రభాతవార్త; దక్కిలి మండలంలో ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయ ంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ గోను రాజశేఖర్ తెలిపారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు కలిసి పంచాయితీ తీర్మానాలు,పలు అభివృద్ధి పనులకు సంబందించి తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించి అభివృద్ధి పనులు సాధించకోవాలని వివరించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, మాదవాయ పాళెం సొసైటీ అధ్యక్షుడు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో పశుసంపద పెంచడంతో పాటు గ్రామీణుల ఆర్థిక వనరులు పెంచేందుకు దక్కిలి మండలంలో పశువుల వసతి గృహంను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఈవసతి గృహం ఏర్పాటు చేసేందుకు పలు గ్రామాల్లో సమారు 5ఎకరముల ప్రభుత్వ స్థలంను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తాహశీల్దారు స్థలంను ఎంపిక చేసిన అనంతరం పశువుల వసతి గృహం ఏర్పాటు అవుతుందని తెలియజేశారు. ఎంపీడీవో రవీంద్రబాబు మాట్లాడుతూ రానున్న వ్యవసాయ సీజన్‌లో గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా బోర్లుకు సంబందించి మెటీరియల్ సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. సచివాల యాల సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించేలా పంచాయతీ కార్యదర్శిలు తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. వ్యవసాయశాఖ అధికారి శిరీష మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులకు యూరియా కొరత లేకుండా అన్నీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇంకా ఎక్కడైనా యూరియా పర్మిట్‌లు తీసుకోని రైతులు ఉంటే వారికి కూడా కార్డులు ఇస్తామని చెప్పారు. కార్డులు తీసుకున్న రైతులు మళ్లీ తీసుకునేందుకు రాకుండా ఉండాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో తాహశీల్దారు మోపూరు శ్రీనివాసులు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, పలు శాఖలకు సంబందిచిన అధికారులు పాల్గొన్నారు.

## అత్తివరంకి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



బాలాయపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త: పెరిమిడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు అత్తివరం సుబ్రమణ్యంరెడ్డి మరణిం చడంతో భౌతిక కాయనికి పూలమాల వేసి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ సీసీ నాయుడు, సాగునీటి సంఘం అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు నివాళులర్పిం చారు. సుబ్రహ్మణ్యంరెడ్డి మృతి పార్టీకి తీరని లోటుఅని తెలిపారు. సుబ్రహ్మణ్యం రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యం : ఎమ్మెల్యే



వెంకటగిరి, డిసెంబర్ 20 ప్రభాతవార్త : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రగా మార్చడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఇళ్ల పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, టిడిపి అధ్యక్షులు సత్యనారాయణ, చంద్రమోళిరెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, మాజీ పట్టణ అధ్యక్షులు చంద్రమౌళిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి



వెంకటగిరి, డిసెంబర్ 20 ప్రభాతవార్త: సిపిఐ శత వార్షికోత్సవాలను వెంకటగిరి నియోజక వర్గంలో ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ బాధ్యులు చిన్నం పెంచలయ్య తెలిపారు. గవర్నమెంట్ హాస్పిటల్ సర్కిల్లో సిపిఐ ముఖ్య సమావేశం ఎస్‌వి నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు ఎదురొడ్డి దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని నినదించిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఇలాంటి ఘన చరిత్ర కలిగిన పార్టీ శత వార్షికోత్సవాలు ప్రజలందరి భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించుకోవలసినటువంటి ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిపిఐ ఎర్ర జెండా ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని అనేక పోరాటాలను నిర్వహించి విజయాలను సాధించిందని కొనియాడారు నైజాం నవాబులుకు వ్యతిరేకంగా తెలంగాణలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడిందన్నారు. 25వ తేదీన నియోజకవర్గ కేంద్రమైన వెంకటగిరి పట్టణంలో సిపిఐ శత వార్షికోత్సవాల ముగింపు సభ ఘనంగా నిర్వహించాలని అందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో వెంకటగిరి రూరల్ మండల కార్యదర్శి ఎస్ వి నరసింహులు పట్టణ కార్యదర్శి దక్కిలి శివకుమార్ ఏఐటియుసి నియోజకవర్గం బాధ్యులు జాన్, ముని కృష్ణారెడ్డి అంకయ్య సాయి, చంద్రారెడ్డి, పెంచలయ్య, రమణయ్యలు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణపై టీడీపీ తప్పుడు ప్రచారం : ఎంపీ



వెంకటగిరి, డిసెంబర్ 20 ప్రభాతవార్త: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశంపై తెలుగుదేశం పార్టీ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మద్దిల గురుమూర్తి ఆరోపించారు. ఒక అబద్ధాన్ని పదే పదే ప్రచారం చేసి అదే నిజమని ప్రజలపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. అయితే రాష్ట్ర ప్రజలు చాలా విజ్ఞులని, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ అంతటా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై తీవ్రమైన ప్రజా వ్యతిరేకత మొదలైందని తెలిపారు. దీనికి నిదర్శనంగా కోటి మందికి పైగా ప్రజలు తమ స్వహస్తాలతో సంతకాలు చేసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిలిచారని స్పష్టం చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఆరోగ్య రంగంలో చారిత్రాత్మక సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ హాస్పిటల్స్ వలన దోపిడీకి గురి కాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందేలా హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను విస్తృతంగా అభివృద్ధి చేశారని తెలిపారు. సంస్కరణలలో భాగంగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయం కొన్నిటికే లభించినా, మిగిలిన కాలేజీలకు నాబార్డ్, సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్ ద్వారా ఆర్థిక సహాయం తీసుకొని వేగంగా నిర్మాణాలు పూర్తి చేయాలని అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. స్టాండింగ్ కమిటీ రిపోర్టులను పూర్తిగా చదివితే నిజాలు బయటపడతాయని అన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత : ఎమ్మెల్యే నెలవల



సూళ్లూరుపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పర్యావరణంలో అవకాశాలు అనే అంశాన్ని తీసుకుని కార్యక్రమాన్ని చేపట్టడం మంచి పరిణామం అన్నారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజారోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. ప్రజలందరు ఈ కార్యక్రమంలో భాగస్వాములైతేనే స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతమవుతుందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు కల సాకారం అయ్యేందుకు మనందరం కృషి చేయాలని కోరారు. ప్లాస్టిక్ కవర్లు వాడకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యామ్నాయాల వైపు దృష్టి సారించాలని కోరారు. సూళ్లూరుపేట పట్టణాన్ని క్లీన్ టౌన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటి నుంచి, వ్యాపార సంస్థల నుంచి ఈ మార్పు ప్రారంభం కావాలని విజయశ్రీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, మాధవనాయుడు, చిట్టేటి పెరుమాళ్లు, మేడా సాయినారాయణ, కె.శ్రీనివాసులు, సురేష్‌నాయుడు, కమిషనర్ కె.చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు మత్స్య ఆధారిత జీవనోపాదులపై శిక్ష

సూళ్లూరుపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త : మండలంలోని మహిళలకు మత్స్య ఆధారిత జీవనోపాదులపై శిక్షణా కార్యక్రమాన్ని శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి శోభన్ బాబు మాట్లాడుతూ మహిళలు సాధికారతను పెంపొందించుకునేందుకు మా మత్స్య రంగానికి ఆధారపడ్డవారు వాటి గురించి ముందుగా అవగాహన పెంచుకొనితదనంతరం వాటిని ఉపయోగించుకుని జీవనోపాధిని పెంపొందించు కోవాలని సూచించారు. జీఎస్టి,ఎకరిక్ ప్రాజెక్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సెర్ప్, మత్స్య శాఖలు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాజెక్టుకు చెందిన డాక్టర్ జస్వంత్ టి.వెంకటేష్,టీ.ప్రసన్నకుమారి, పి.భారతి,ద్రాక్షాయని తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ చట్ట సవరణపై సిపిఎం నిరసన

సూళ్లూరుపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ విజిజిఆర్ ఎఎంజిగా పేరు మార్చడంపై కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణలు సవరణలను నిరసిస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట లోని మహాత్మగాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే జీవో ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, అల్లేయ్య, ఎస్ కె రియాజ్, పద్మనాభయ్య, ఎస్ కె అక్బర్ బాషా,జె భాస్కర్ ఎస్ కెఫయాజ్, ఎస్ కె అమీర్, గౌహర్ భాష,వి కృష్ణ,కరీం డివైఎఫ్ఐ నాయకులు, ఖలీల్, మరియు ఆటో కార్మిక నాయకులు కరీం బాలాజీ, వెంకటరమణలు పాల్గొన్నారు.

## సాంకేతిక వ్యూహాలపై శిక్షణ



వాకాడు, డిసెంబర్ 20 ప్రభాతవార్త: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ పంచాయతీ సొంత ఆదాయ వనరుల పెంపునకు సాంకేతిక వ్యూహాల పై మండల స్థాయిలో ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు నిర్వహించారు. డిప్యూటి ఎంపిడిఓలు ప్రతిభ రాణి, దేవదానం, పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఓలు, డిజిటల్ అసిస్టెంట్‌లు, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గూడూరును జిల్లా చేయాలి

**-ఈ నెల 22న కోట సునీల్ స్వామి ఆధ్వర్యంలో హోమం**



గూడూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త: గూడూరుని జిల్లాగా ప్రకటించాలని జరుపుతున్న మహోత్కృష్ట ఉద్యమంలో ఈనెల 22న సోమవారం ఉదయం 9.30 గంటలకు గూడూరులోని టవర్ క్లాక్ సెంటర్ సమీపం నందు గూడూరు జిల్లా సాధన కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఉపపీఠం తరపున వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ విజయ దుర్గ అమ్మవారి సహిత, రుద్ర హోమం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి, దశమహ విద్యల హోమం శ్రీ ఆంజనేయ స్వామి వారి మన్యుసూక్త హోమం ఇతర దేవతల హోమాలు నిర్వహించబడును అని శ్రీ విజయ దుర్గ అమ్మ వారి ఉప పీఠం నిర్వాహకులు కోట సునీల్ స్వామి పేర్కొన్నారు. గూడూరు ప్రాంతవాసుల సౌలభ్యం కోసం నిర్వహిస్తున్న ఈ యాగానికి మీరంతా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# గూడూరు డివిజన్

## ఎన్‌బీకేఆర్‌లో ఘనంగా డాక్టర్ ఐ.గోపాల్‌రెడ్డి జయంతి



కోట,డిసెంబర్,20 ప్రభాతవార్త: ఎన్‌బీకేర్ ఐ.ఎస్.టి, మాజీ చేర్మెన్,దివంగత డాక్టర్. ఐ.గోపాల్ రెడ్డి జయంతిని కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికేఆర్ ఐఎస్‌టిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందు గా కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ ఎం. శ్రీనివా సులు గోపాల్‌రెడ్డి క్యాంస విగ్రహానికి పూల మాల వేసి నివాళిర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1979లో విద్యానగర్‌లో ఏర్పడిన తొలి ఇంజినీరింగ్ కళాశాలకు డాక్టర్,ఐ.గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్‌గా, అనంతరం డైరెక్టర్,గా తదుపరి కళాశాల చేర్మెన్‌గా, జేఎన్‌టియు వైస్ చాన్సులర్‌గా కశాశాలకు అందించిన సేవలు మరిచి పోలేమన్నారు. గోపాల్ రెడ్డి మహోన్నత వ్యక్తిత్వం ఉన్న వ్యక్తిని ఆయన పేర్కొన్నారు.మనుషులు శాశ్వతం కాదని మంచి పనులే చిరస్థాయిగా ఉండిపోతాయన్నారు.నేడు ప్రపంచ స్థాయిలో ఎన్‌బికేఆర్ ఇంజినీరింగ్ కళాశాల గర్తింపు లభించిందటే అది గోపాల్ రెడ్డి చేసిన కృషి అనక తప్పదన్నారు. ఆయన ఏంతో క్రమశిక్షణతో కళాశాలను ప్రగతి పథంలో నడిపారని తెలిపారు. విజన్ కలిగిని విద్యా ప్రధాతని అన్నారు.ఎన్‌బికేఆర్‌లో చదివిన ఏంతో మంది విద్యార్ధులు నేడు దేశావిదేశాల్లో ఉన్నారని చెప్పారు. గోపాల్‌రెడ్డి జీవితం ప్రతి ఒక్కరికీ స్పూర్తిదాయకమన్నారు. విద్యార్ధులకు ఆయన కీర్తి శిఖరంని కీర్తించారు.గోపాల్‌రెడ్డి భౌతికంగా దూరమైనా విద్యార్ధులు, ఉద్యోగుల స్మతి పథంలో మాత్రం ఆయన రూపు అజరామరమేఅని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ హెచ్‌ఒడి. డాక్టర్.పి.వి. సుబ్బారెడ్డి,ఎఒ, వేణుగోపాల్, గ్రంధాలయాధికారి రామిరెడ్డి,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయపై అవగాహన



వాకాడు, డిసెంబర్ 20 ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయంలోని స్త్రీ శక్తి భవనంలో శనివారం రైతు సాధికారిక సంస్థ,మండల మహిళా సమాఖ్య సంయుక్త ప్రత్యేక సమా వేశం వెలుగు కార్యాలయంలో ప్రారంభమైనది. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారిని దీప, ఏపిఎం పోలమ్మ, కార్యక్రమంపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్ర మంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఆదాయ వనరులు సృష్టించాలి : ఎంపిడిఓ



గూడూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో ఆస్తి, ఇతర పన్నులతో పాటు సొంతంగా పంచాయతీలకు ఆదాయాలను సృష్టించు కోవాలని గూడూరు ఎంపిడిఓ మధుసూదన్ రావు పేర్కొన్నారు. గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వి.ఆర్వోలు, సచివాలయ సిబ్బందికి గ్రామ పంచా యతీలలో సొంత ఆదాయ వనరులు పెంపొం దించు కోవాలి అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో సొంత ఆదాయ వనరులైన పన్నులు, ఇతర మార్గాల ద్వారా ఆదాయం సమకూర్చుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ మోహన్, పంచాయతీ కార్యదర్శులు, వి.ఆర్వోలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హామీ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలి

గూడూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త : సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి.కుమార్ గూడూరు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు సవరణల బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా జాతిపితను ఘోరంగా అవమానించిందని గూడూరు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఉపాధి దెబ్బతీయడానికి, గ్రామీణ వ్యవసాయ కార్మికులకు పని లేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఈ నెల 22న గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, బికెఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, గోపాలయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఏంజల్స్ స్కూల్‌లో లాప్ ఎక్స్‌ప్లోరర్స్ కార్యక్రమం

చిల్లకూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త: చిల్లకూరు మండలం లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం చాలా అద్భుతంగా, ఘనంగా లాప్ ఎక్స్‌ప్లోరర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్లే క్యాస్, ఎల్‌కెజి, యుకెజి విద్యార్థులు చాలా ఉత్సాహంతో అద్భుతంగా తెలుగు అక్షరాలతో, గుణింతాలతో మ్యాథమెటిక్స్, సైన్స్, సోషల్, లాంటి వివిధ సబ్జెక్టులను చాలా సులభంగా గుర్తుపెట్టుకునే విధంగా అనేక ప్రాజెక్టులు చేశారు. చిన్న చిన్న పిల్లలు ఇలాంటి అద్భుతమైన ప్రాజెక్టులు చేసి వివరిస్తున్నందుకు పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి, సుధేష్ణ హర్షం వ్యక్తం తెలియజేశారు.

## ఎపిఎస్ పిడిసిఎల్‌చే విజ్ఞాన ప్రదర్శన

**-వివిధ పాఠశాలల విద్యార్థులతో 50 ప్రదర్శనలు -మొదటి రోజు 6వేల మంది విద్యార్థుల సందర్శన -సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి**



తిరుపతిరూరల్,డిసెంబర్ 20 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 20,21వ తేదీల్లో విజ్ఞాన ప్రదర్శనలు ప్రారంభమైనట్లు సిఎండి శివశంకర్ తెలిపారు. తిరుపతిలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఎపిఎస్పీడిసిఎల్ ఏర్పాటు చేసిన ప్రదర్శనలను చైర్మన్, ఎండి శివశంకర్ లోతేటి, శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు శనివారం ప్రారంభించారు. శాసనసభ్యుల జ్యోతి ప్రజ్వలన అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు సందర్శించి వారి ప్రతిభను కొనియాడారు. సంస్థ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుండి సుమారు 50కిపైగా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు సోలార్, విద్యుత్తు సరఫారా, అటవీ సంరక్షణ తీరును కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించారని సిఎండి శివశంకర్ అన్నారు. ఇందన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా సంస్థ పరిధిలోని 9 జిల్లాల విద్యార్థులకు నేడు ఆదివారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా బహుమతులు ప్రధాన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పీ డిసిఎల్ డైరెక్టర్లు కె.గురవయ్య, పి.అయూబ్‌ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు కె.ఆదిశేషయ్య, జె.రమణాదేవి, పిహెచ్ జానకీరామ్, యం.ఉమాపతి, జనరల్ మేనేజర్లు శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు వి.చంద్రశేఖర్‌రాము, జగదీష్, ఇఇ గంగాధర్‌రెడ్డి, డిఇ జయప్రకాష్, రమేష్, మునిప్రసాద్, ఆంజనేయులు, స్వాతి, ఎన్జీఓ సంస్థ ప్రతినిధి మధు, సిబ్బంది పాల్గొన్నారు.

## కళా సంపదను పరిరక్షించి భావితరాలకు అందించాలి



తిరుపతి హెల్త్, డిసెంబరు 20 ప్రభాతవార్త: గిరిజన సంస్కృతి, సాంప్రదాయ కళా సంపదను పరిరక్షించి భావితరాలకు అందించాలని పలువు వక్తలు పిలుపు నిచ్చారు. బంజారా జన్ సంఘ్ 8వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు తలపెట్టిన గిరిజన జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు శనివారం గిరిజన భవన్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి డిఎంహెచ్ బాలక్రిష్ణ నాయక్ మాజీ మంత్రి పరసారత్నం, సుప్రీం కోర్టు న్యాయవాది నాగపట్ల రాజగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరై గిరిజన జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే బంజారా జన్ సంఘ్ హరి చౌహాన్ నాయక్ గత ఎనిమిది ఏళ్లగా జాతీయ స్థాయిలో గిరిజన సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించే గిరిజన జాతి సాంప్రదాయ కళా వైభవాన్ని చాటడం అభినందనీయమన్నారు. బంజారా జన్ సంఘ్ వ్యవస్థాన అధ్యక్షుడు మూడే హరి చౌహాన్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో సంస్కృతి, సాంప్రదాయాలకు చాలా గొప్పవని తెలిపారు. అనంతరం విద్యలో రాణిస్తున్న గిరిజన ప్రతిభా విద్యార్థులు 40 మందికి మెడల్స్, సర్టిఫికెట్లతో పాటు నగదు బహుతులు అందజేశారు. కళాకారులను జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా గిరిజన కళా బృందాలు ప్రదర్శించిన దింసా, కూచిపూడి, భరతనాట్యం, కథాకళి, కోలాటం, శ్రీపద్మావతి కల్యాణం నృత్య రూపకాలను ప్రదర్శించి సభికులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన భవన్ చైర్మన్ వెంకటరమణ నాయక్, శివానాయక్, వెంకటేష్ నాయక్, వినోద్ రాథోడ్, ప్రియాంక, యతేష్ రాజ్, రమేష్బాబు, కళాకారులు, కవులు, గిరిజన నేతలు పాల్గొన్నారు.

# ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో 800 సిటివిఎస్ శస్త్రచికిత్సలు



తిరుపతి హెల్త్, డిసెంబర్ 20 ప్రభాతవార్త : తిరుపతిలోని ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ హృదయ వైద్యంలో మరో చారిత్రక ఘట్టాన్ని నమోదు చేసింది. కార్డియోథొరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జరీ (సిటివిఎస్) విభాగంలో 800 విజయవంతమైన శస్త్రచికిత్సలు పూర్తి చేసి, రాయలసీమ ప్రజలకు అత్యాధునిక హృదయ చికిత్సలు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా జరిగిన ఆస్పత్రి సమావేశ మందిరంలో శనివారం జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆసుపత్రి వైద్య బృందం తమ అనుభవాలను, సేవా ప్రయాణాన్ని మీడియాతో పంచుకున్నారు. ఆస్పత్రి సిటివిఎస్ సర్జన్ డా. పి.త్రిలోక్ మాట్లాడుతూ 800 సిపివిఎస్ శస్త్రచికిత్సలు పూర్తి చేయడం మా బృందానికి గర్వకారణం. ప్రతి రోగి జీవితమే మా లక్ష్యం. ఆధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య బృందం, బలమైన క్రిటికల్ కేర్ మద్దతుతో క్లిష్టమైన హృదయ శస్త్రచికిత్సలను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. వి.సునంద కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో మెట్రో స్థాయి హృదయ చికిత్సలు అందించడం మా లక్ష్యమన్నారు. 800 సిటివిఎస్ సర్జరీలు పూర్తి చేయడం, ఆసుపత్రి వైద్య ప్రమాణాలకు నిదర్శనం. మరో మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎస్.వి.ప్రసాద్ మాట్లాడుతూ సిటి విఎస్ విభాగం సాధించిన ఈ మైలురాయి, ఆసుపత్రిలోని టీమ్ వర్క్‌కు, క్రమశిక్షణకు, వైద్య నైపుణ్యానికి ప్రతీక. భవిష్యత్తులో ఇంకా ఆధునిక వైద్య సేవలను విస్తరించేందుకు కట్టుబడి ఉన్నాం అని పేర్కొన్నారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా. శ్రీధర్ ముని మాట్లాడుతూ ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, 24/7 క్రిటికల్ కేర్ మద్దతు వల్ల ఇలాంటి పెద్ద సంఖ్యలో విజయవంతమైన హృదయ శస్త్రచికిత్సలు సాధ్యమయ్యాయి. ఈ కార్యక్రమంలో డా. శ్రీకాంత్, డా. పి. ప్రతిమ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని, ఈ ఘన విజయాన్ని సాధించిన డా. పి.త్రిలోక్‌కి అభినందనలు తెలియజేశారు. 800 సిటివిఎస్ శస్త్రచికిత్సలు ఈ ప్రయాణంలో మరో కీలక మైలురాయిగా నిలవడం ఆసుపత్రికి గర్వకారణమని ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సునంద కుమార్ రెడ్డి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా. శ్రీధర్ ముని స్పష్టం చేశారు.

## అంబరాన్నంటిన జగనన్న జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి,డిసెంబర్ 20 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి వైకాపా పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి జ న్మదిన వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి. శనివారం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పర్యవేక్షణలో మాజీ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,మైనారిటి నాయకుడు పఠాన్ ఫరీద్ ఖాన్ సారధ్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి పట్టణంలో వైకాపా జెండాల రెప రెపలు,ర్యాలీలతో ఫ్లేక్సీలతో కళ కళ లాడింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి లోని యువతకు మార్గదర్శకంగా వారికి రక్షణ కల్పించుటకు బైక్ నడిపే ప్రతి యువకుడు తన కుటుంబాన్ని గుర్తుపెట్టు కోవాలని మాజీ శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి సూచించారు. ఆయన అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.జగనన్న మళ్ళీ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలంటే నినాదాలు చేసారు.ఈ కార్యక్రమాల్లో మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, నియోజకవర్గ పరిశీలకులు ఓడూరు గిరిధర్‌రెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, ఉన్నం వాసుదేవనాయుడు, సుధాకర్‌రెడ్డి, జడ్‌పిటిసి సంధ్యారాణి, పగడాల రాజు, బ్రసుదర్శనరెడ్డి, చెవిరెడ్డి మధుసూదనరెడ్డి, గంగారి రమేష్, ఎంపిపి హరిప్రసాద్‌రెడ్డి,పఠాన్ ఫరీద్‌ఖాన్, మున్నారాయల్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్ తదితరులు హాజరయ్యారు.

## వెంకన్నను దర్శించుకున్న వ్యాసాశ్రమాధిపతి

తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి: ధనుర్మాసం శనివారం ఉదయం ఏర్పేడు వ్యాసాశ్రమం మఠాధిపతి పరిపూర్ణానందగిరిస్వామి శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి అదనపు ఈఓ చిరూమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, అర్చకులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీ పద్మావతీ అమ్మవారి సేవలో శ్రీ విద్యాశీషతీర్థ స్వామీజీ

తిరుచానూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త: కర్నాటకలోని శ్రీ వ్యాసరాజ మఠంకు చెందిన పరమపూజ్యులు శ్రీ విద్యాశీషతీర్థ స్వామీజీకి తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం వద్దకు స్వామిజీ చేరుకోగానే టిటిడి అర్చకస్వాములు, అధికారులు ఇస్తికఫాల్ స్వాగతం పలికి, అనంతరం శఠారి సమర్పించి మేళతాళాల మధ్య స్వాగతం పలికారు. టిటిడి డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి శ్రీ పద్మావతీ అమ్మవారి దర్శనానంతరం తీర్థప్రసాదాలను అందించారు. టిటిడి ఏఈవో దేవరాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెం డెంట్లు ముని చెంగల్ రాయలు, సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దేవేరులతో తిరుచ్చిపై కల్యాణ వెంకన్న



చంద్రగిరి, డిశంబర్ 20 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకన్న విశేష అలంకృతులై తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఆలయ స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపీనాథ్, సూపరింటెండెంట్ వల్లంశెట్టి రమేష్‌బాబు, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఆలయ అర్చకులు జె.వి.వెంకటేష్, జమేధార్ సింగారయ్య, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాణిపాకం దేవస్థానంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ



కాణిపాకం, డిసెంబర్ 20 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ, దర్మధాయ శాఖ ఆదేశాల మేరకు ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు,ఈఓ పెంచల కిషోర్‌ల ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స వ్చ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిం చారు. మొదటగా ఆలయ సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీఈఓ సాగర్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు ప్రసాద్, ధనుంజయ, శానిటేషన్, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.